

ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 25-09-2026 | సంపుటి - 31 | సంచిక - 123 | రూ : 4 | పేజీలు: 8



గ్లోబల్ సౌత్ దేశాలకు
ఏఐ, క్లౌడ్ హబ్‌గా హైదరాబాద్

- శుద్ధ జలాన్ని డేటా కేంద్రాలకు అనుసంధానించనున్న తొలి నగరం
- మైక్రోసాఫ్ట్ ఇండియా డేటా సెంటర్ రీజియన్ ప్రారంభోత్సవంలో ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్; షాబాద్, న్యూస్‌టుడే: రాష్ట్రం సాంకేతిక పరిజ్ఞానం, డేటా సెంటర్లు, కృత్రిమ మేధ (ఏఐ) రంగాల్లో ప్రపంచస్థాయి కేంద్రంగా ఎదుగుతోందని రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా చందన్‌వెల్లిలో మైక్రోసాఫ్ట్ సంస్థ ఏర్పాటు చేసిన ఇండియా సౌత్ సెంట్రల్ డేటా సెంటర్ రీజియన్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ‘‘ఈ సెంటర్ ద్వారా హైదరాబాద్ భారతదేశానికే కాకుండా ఆసియా, గ్లోబల్ సౌత్ దేశాలకు కీలకమైన ఏఐ, క్లౌడ్ హబ్‌గా మారుతుంది. రెండు దశాబ్దాలుగా హైదరాబాద్‌తో మైక్రోసాఫ్ట్‌కు ఉన్న బంధం ప్రత్యేకమైంది. తెలంగాణలో ప్రస్తుతం 300 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. మరో 2 గిగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా కేంద్రాలు అభివృద్ధి దశల్లో ఉన్నాయి. 2029 నాటికి 5 గిగావాట్లకు పెంచడమే కాకుండా..

తరువాయి 2లో

రేవంత్‌రెడ్డికి ‘ఆర్యదాన్ ముహమ్మద్’ అవార్డు



- ‘బెస్ట్ పబ్లిక్ సర్వెంట్-2026’గా ఎంపిక
- నేడు కేరళంలో ప్రదానోత్సవం

హైదరాబాద్: ప్రతిష్ఠాత్మక ‘ఆర్యదాన్ ముహమ్మద్ 2026’ బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ 2026 (ఉత్తమ ప్రజా సేవకుడు) అవార్డుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంపికయ్యారు. కేరళంకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ‘ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్’ ఈ పురస్కారాన్ని అందజేస్తోంది. తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు,

తరువాయి 2లో



నేడు గణేష్ నిమజ్జనం
వైన్ షాప్‌లు బంద్

2లో



వరుసగా 3 రోజులు బ్యాంకుల బంద్.
కేంద్రం కీలక నిర్ణయం

- సెప్టెంబర్ 28 నుంచి మూడు రోజుల పాటు బ్యాంకుల సమ్మె
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ముందే జీతాలు
- సెప్టెంబర్ 25నే వేతనాలు చెల్లించాలని కేంద్రం ఆదేశం
- ప్రజల సౌలభ్యం కోసం ఆదివారం బ్యాంకులు తెరిచి ఉంచాలని నిర్ణయం
- 5 రోజుల పనిదినాల డిమాండ్‌తో సమ్మెకు దిగుతున్న యూనియన్లు

దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగ సంఘాలు మూడు రోజుల సమ్మెకు పిలుపునిచ్చిన

తరువాయి 2లో

నీట్ పీజీ ఫలితాలు విడుదల

రిజల్ట్స్, స్కోర్‌కార్డ్ డైరెక్ట్ లింక్!.

- నీట్ పీజీ 2026 ఫలితాలను విడుదల చేసిన NBEMS
- అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫలితాలు, ర్యాంకుల వివరాలు
- వివిధ కేటగిరీలకు క్వాలిఫైయింగ్ కటాఫ్ స్కోర్లను ప్రకటించిన బోర్డు
- అక్టోబర్ 1 నుంచి స్కోర్‌కార్డులు, ఆన్సర్ కీ డౌన్‌లోడ్‌కు అందుబాటులో



2లో

బెంగాల్‌లో అదానీ భారీ పెట్టుబడులు
ఏకంగా రూ. లక్ష కోట్లు!

- 2035 నాటికి వివిధ రంగాల్లో ఈ పెట్టుబడులు పెట్టనున్నట్టు అదానీ వెల్లడి
- కోల్‌కతా సమీపంలో రూ. 4,000 కోట్లతో ‘అదానీ ఆరోగ్య మందిర్’ ఆసుపత్రికి శంకుస్థాపన
- ఆసుపత్రిలో 50% పడకలు పేదలకు కేటాయించి ఉచిత వైద్యం అందిస్తామని హామీ
- బెంగాల్‌ను తమ కర్మభూమిగా



భావిస్తున్నట్టు అదానీ వ్యాఖ్య

ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం అదానీ గ్రూప్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. 2035 నాటికి రాష్ట్రంలో లక్ష కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు పెట్టనున్నట్టు అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ గురువారం ప్రకటించారు. ప్రధానంగా మౌలిక

తరువాయి 2లో

ఇరాన్ యుద్ధ హెచ్చరికలు
భారత ఆర్థిక, రక్షణ రంగాలపై ప్రభావం

- ఇరాన్ సుప్రీం లీడర్ సలహాదారు నుంచి వచ్చిన కీలక హెచ్చరిక
- ఇప్పటికే పర్షియన్ గల్ఫ్ నుంచి ఎర్ర సముద్రానికి విస్తరించిన ఉద్రిక్తతలు
- భారత్‌కు చమురు ధరలు, రవాణా ఖర్చులు పెరిగే ప్రమాదం



మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సంక్షోభం మరింత విస్తరించే ప్రమాదం కనిపిస్తోంది. ఈ యుద్ధం హిందూ మహాసముద్రం వరకు కూడా వ్యాపించవచ్చని ఇరాన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఈ పరిణామం భారత్ ఇంధన దిగుమతులు, సముద్ర వాణిజ్యంపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకవేళ ఉద్రిక్తతలు హిందూ మహాసముద్రానికి వ్యాపిస్తే, అది భారత వాణిజ్య, ఇంధన భద్రతకు పెను సవాలుగా మారే అవకాశం ఉంది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీకి సలహాదారుగా ఉన్న యహ్యా రహీం సఫావి ఈ హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా లేదా ఇజ్రాయెల్ మరిన్ని దాడులకు పాల్పడితే, యుద్ధాన్ని

తరువాయి 2లో



చిన్న వ్యాపారులకు ఊరట
UPI ఛార్జీలపై NPCI స్పష్టత

- రూ. 2వేలు దాటిన యూపీఐ లావాదేవీలపై కొత్తగా ఎండీఆర్ ఛార్జీలు
- దేశంలోని 75 శాతం వ్యాపారులపై ఈ ఛార్జీల ప్రభావం ఉండదన్న ఎన్‌పీసీఐ
- ఛార్జీల భారం అధికంగా బడా వ్యాపార సంస్థల పైనే పడుతుందని వెల్లడి
- కస్టమర్లపై భారం పడకుండా చర్యలు తీసుకుంటామని ఎన్‌పీసీఐ హామీ
- యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని అంచనా

2లో

బ్యాంకింగ్ రంగంలో పారదర్శకతను పెంచేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (RBI) ఫిక్స్‌డ్ డిపాజిట్ల (FD) నిబంధనల్లో కీలక మార్పులు చేపట్టింది. ప్రధానంగా రూ.3 కోట్లు అంతకంటే ఎక్కువ విలువైన బల్క్ డిపాజిట్లను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన ఈ నూతన మార్గదర్శకాలు 2026 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి.



గ్లోబల్ సౌత్ దేశాలకు ఏఐ, క్లౌడ్ హబ్‌గా హైదరాబాద్

హైదరాబాద్; షాబాద్, న్యూస్‌టుడే: రాష్ట్రం సాంకేతిక పరిజ్ఞానం, డేటా సెంటర్లు, కృత్రిమ మేధ(ఏఐ) రంగాల్లో ప్రపంచస్థాయి కేంద్రంగా ఎదుగుతోందని రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా చందన్‌వెల్లిలో మైక్రోసాఫ్ట్ సంస్థ ఏర్పాటు చేసిన ఇండియా సౌత్ సెంట్రల్ డేటా సెంటర్ రీజియన్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ''ఈ సెంటర్ ద్వారా హైదరాబాద్ భారతదేశానికే కాకుండా ఆసియా, గ్లోబల్ సౌత్ దేశాలకు కీలకమైన ఏఐ, క్లౌడ్ హబ్‌గా మారుతుంది. రెండు దశాబ్దాలుగా హైదరాబాద్‌తో మైక్రోసాఫ్ట్‌కు ఉన్న బంధం ప్రత్యేకమైంది. తెలంగాణలో ప్రస్తుతం 300 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయి. మరో 2 గిగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా కేంద్రాలు అభివృద్ధి దశల్లో ఉన్నాయి. 2029 నాటికి 5 గిగావాట్లకు పెంచడమే కాకుండా.. రూ.30 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులను ఆకర్షించడమే ప్రభుత్వ లక్ష్యం. ప్రస్తుతం 12 గిగావాట్ల డేటా కేంద్రాల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. డేటా కేంద్రాలకు ఎస్‌టీపీల ద్వారా శుద్ధి చేసిన నీరు(గ్రే వాటర్) సరఫరా చేయనున్న తొలినగరంగా మన రాజధాని నిలుస్తుంది. మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేసిన డేటా సెంటర్ పర్యావరణహితంగా 'జీరో వాటర్ కూలింగ్' సాంకేతికతతో పనిచేస్తుంది'' అని వివరించారు. మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ ఎండీ, అధ్యక్షుడు రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. రెండు దశాబ్దాలకుపైగా భారత్‌లో మైక్రోసాఫ్ట్ ప్రయాణంలో హైదరాబాద్ ముఖ్యమైన భాగంగా ఉందన్నారు. భారత్‌లో తమ నాలుగో క్లౌడ్ రీజియన్ ఇది అని మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు పునీత్ చందోక్ అన్నారు. సమావేశంలో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

*** లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాలకు ప్రపంచ స్థాయి కేంద్రంగా..**

మాదాపూర్: లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాలకు ప్రపంచ స్థాయి కేంద్రంగా హైదరాబాద్‌ను మార్చే దిశగా రాష్ట్రప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని మంత్రి డి.శ్రీధర్‌బాబు అన్నారు. మాదాపూర్‌లో గురువారం నిర్వహించిన 'రైజ్ హెల్త్ ఇన్నోవేషన్ సమిట్ 2026'కు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ''ఏఐ, డేటా సైన్స్, బయో టెక్నాలజీ సేవలను అనుసంధానించడం ద్వారా వైద్యరంగానికి సరికొత్త రూపం ఇవ్వవచ్చున్నారు. ఏఐజీ ఆసుపత్రుల డైరెక్టర్ డాక్టర్ జి.వి.రావు మాట్లాడుతూ.. వైద్యరంగంలో ఏఐ వినియోగంపై అపోహలు వీడాలన్నారు. 'అన్‌లాకింగ్ ఇండియా యాజ్ ది స్టాటజిక్ హబ్ ఫర్ లైఫ్ సైన్సెస్ అండ్ హెల్త్‌కేర్ జీసీసీస్' పేరిట హెల్త్ ఆర్క్ సంస్థ రూపొందించిన పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. హెల్త్ ఆర్క్ వ్యవస్థాపకుడు డాక్టర్ పూరవ్ గాంధీ, సహ వ్యవస్థాపకుడు సుదీప్ కృష్ణ, జాన్ డాబర్ ఇండియా జీసీసీ మేనేజింగ్ డైరెక్టర్ నోవో నార్డిస్క్, రోష్ సర్వీసెస్ అండ్ సొల్యూషన్స్ జనరల్ మేనేజర్ నిలయ్ శాస్త్రి పాల్గొన్నారు.

బెంగాల్‌లో అదానీ భారీ పెట్టుబడులు.. ఏకంగా రూ. లక్ష కోట్లు!

ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం అదానీ గ్రూప్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. 2035 నాటికి రాష్ట్రంలో లక్ష కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు పెట్టనున్నట్లు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ గురువారం ప్రకటించారు. ప్రధానంగా మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఈ పెట్టుబడులు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. కోల్‌కతా సమీపంలోని న్యూ టౌన్‌లో 2,000 పడకల సామర్థ్యంతో నిర్మించ తలపెట్టిన 'అదానీ ఆరోగ్య మందిర్' ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమంలో గౌతమ్ అదానీ ఈ కీలక ప్రకటన చేశారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి హాజరయ్యారు. రాష్ట్రంలో అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌతమ్ అదానీ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌ను తూర్పు భారతదేశంలో తమ 'కర్మభూమి'గా అభివర్ణించారు. ఈ రాష్ట్రాన్ని కేవలం ఒక పెట్టుబడి కేంద్రంగానే కాకుండా, తాము సేవ చేయాలనుకుంటున్న, భాగం కావాలనుకుంటున్న ప్రదేశంగా చూస్తున్నామని అన్నారు. పోర్టులు, లాజిస్టిక్స్, విద్యుదుత్పత్తి, పంపిణీ, జాతీయ రహదారులు, రోడ్లు, వంతెనల నిర్మాణం, డేటా సెంటర్ల ఏర్పాటు వంటి కీలక రంగాల్లో ఈ లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్లు వివరించారు. ఇక 'అదానీ ఆరోగ్య మందిర్' ఆసుపత్రి ప్రాజెక్టు కోసం సుమారు రూ. 4,000 కోట్లు వెచ్చించనున్నారు. ఇది పూర్తిగా లాభాపేక్ష లేని సంస్థగా పనిచేస్తుందని అదానీ స్పష్టం చేశారు. ఆసుపత్రిలోని మొత్తం 2,000 పడకల్లో 50 శాతం, అంటే 1,000 పడకలను ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) కోసం కేటాయిస్తామని, వారికి పూర్తిగా ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఇదే ప్రాంగణంలో ఒక మెడికల్ కాలేజీ, రీసెర్చ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయాలనే ప్రణాళిక ఉందని ఆయన వెల్లడించారు. ఈ నిర్ణయం రాష్ట్ర ఆరోగ్య రంగంలో కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

రేవంత్‌రెడ్డికి 'ఆర్యదాన్ ముహమ్మద్' అవార్డు

హైదరాబాద్: ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్ 2026' బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ 2026 (ఉత్తమ ప్రజా సేవకుడు) అవార్డుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంపికయ్యారు. కేరళంకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం 'ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్' ఈ పురస్కారాన్ని అందజేస్తోంది. తెలంగాణలో రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, దూరదృష్టి కలిగిన నాయకత్వానికిగాను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ ఛైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు. అవార్డు ఎంపికకు ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ శాఖ మంత్రి ఎ.పి.అనిల్‌కుమార్, కల్పేట్టా నారాయణన్‌లు జ్యూరీగా వ్యవహరించారు. ప్రజాస్వామిక విలువలపై రేవంత్‌రెడ్డికి ఉన్న నిబద్ధతను జ్యూరీ కొనియాడింది. ఆర్యదాన్ ముహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని కేరళంలోని నిలంబూర్‌లో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అవార్డును రేవంత్‌రెడ్డికి ప్రదానం చేస్తారు. పురస్కారం కింద రూ.లక్ష నగదు బహుమతి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేస్తారు. ఈ వేడుకలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కె.సి.వేణుగోపాల్.. ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకోపన్యాసం చేస్తారు. ''ఆర్యదాన్ ముహమ్మద్ కేరళం కాంగ్రెస్ సీనియర్ నేత. 8 సార్లు ఎమ్మెల్యేగా, నాలుగు సార్లు మంత్రిగా సేవలందించారు. రాజనీతిజ్ఞుడిగా, దూరదృష్టి గల నేతగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా, సమర్థుడైన పాలకునిగా, కార్మిక వర్గ ఛాంపియన్‌గా ఆర్యదాన్ ముహమ్మద్ కేరళం ప్రజల మదిలో నిలిచిపోయారు'' అని ఫౌండేషన్ పేర్కొంది.

ఇరాన్ యుద్ధ హెచ్చరికలు.. భారత ఆర్థిక, రక్షణ రంగాలపై ప్రభావం

మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సంక్షోభం మరింత విస్తరించే ప్రమాదం కనిపిస్తోంది. ఈ యుద్ధం హిందూ మహాసముద్రం వరకు కూడా వ్యాపించవచ్చని ఇరాన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఈ పరిణామం భారత్ ఇంధన దిగుమతులు, సముద్ర వాణిజ్యంపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకవేళ ఉద్రిక్తతలు హిందూ మహాసముద్రానికి వ్యాపిస్తే, అది భారత వాణిజ్య, ఇంధన భద్రతకు పెను సవాలుగా మారే అవకాశం ఉంది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీకి సలహాదారుగా ఉన్న యహ్యా రహీం సఫావి ఈ హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా లేదా ఇజ్రాయెల్ మరిన్ని దాడులకు పాల్పడితే, యుద్ధాన్ని మరింత విస్తృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. "ఈ పోరాటం ఇప్పటికే పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి నుంచి ఎర్ర సముద్రానికి విస్తరించింది. యుద్ధం కొనసాగితే, హిందూ మహాసముద్రం, ఆపై ప్రాంతాలకు కూడా వ్యాపించే అవకాశం ఉంది" అని ఆయన పేర్కొన్నట్లు ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ఓ వీడియోను విడుదల చేసింది. ఇరాన్ అత్యున్నత స్థాయి అధికారి ఒకరు హిందూ మహాసముద్రం గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి. ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధిపై ఇరాన్ ఆంక్షలు విధించగా, యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్ర తీరం, కీలకమైన బాబ్ అల్‌మందబ్ జలసంధిపై పట్టు బిగించారు. ప్రపంచ చమురు, గ్యాస్ రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిపై పట్టు కోసం ఇరాన్, అమెరికా పోటీ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ తాజా హెచ్చరికలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ సంక్షోభం హిందూ మహాసముద్రానికి విస్తరిస్తే, మధ్యప్రాచ్యం, ఐరోపా, ఆఫ్రికాలతో భారత్‌ను కలిపే వాణిజ్య మార్గాలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. భారత్ తన ముడి చమురు అవసరాల్లో అధిక భాగాన్ని మధ్యప్రాచ్యం నుంచే దిగుమతి చేసుకుంటోంది.

నీట్ పీజీ ఫలితాలు విడుదల

దేశవ్యాప్తంగా వైద్య విద్యలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పీజీ 2026 ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (NBEMS) ఈ ఫలితాలను గురువారం అధికారిక వెబ్‌సైట్ natboard.edu.inలో అందుబాటులో ఉంచింది. ఆగస్టు 30న ఈ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. జైపూర్‌లోని రెండు కేంద్రాల్లో సమస్యలు తలెత్తిన అభ్యర్థులకు రీఎగ్జామ్ కూడా నిర్వహించారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ రోల్ నంబర్ ఆధారంగా ఫలితాలను, ర్యాంకు వివరాలను చెక్ చేసుకోవచ్చు.

వివిధ కేటగిరీల కటాఫ్ స్కోర్లు

* ఈ ఫలితాలతో పాటు వివిధ కేటగిరీలకు సంబంధించిన క్వాలిఫైయింగ్ కటాఫ్ మార్కులను కూడా NBEMS ప్రకటించింది. మొత్తం 720 మార్కులకు గాను కటాఫ్ స్కోర్లను ఇలా నిర్ధారించారు:

* జనరల్ / EWS: 50వ పర్సంటైల్ కటాఫ్ స్కోరు 262

* జనరల్ PwBD: 45వ పర్సంటైల్ కటాఫ్ స్కోరు 244

* SC / ST / OBC (PwBDతో సహా): 40వ పర్సంటైల్ కటాఫ్ స్కోరు 226

ఈ కటాఫ్ మార్కులు సాధించిన అభ్యర్థులు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారు.

ఫలితాలు చెక్ చేసుకునే విధానం

అభ్యర్థులు తమ ఫలితాలను సులభంగా తెలుసుకునేందుకు కింద పేర్కొన్న పద్ధతిని అనుసరించవచ్చు:

1. ముందుగా అధికారిక వెబ్‌సైట్ natboard.edu.inను సందర్శించాలి.
2. హోమ్‌పేజీలోని 'ఎగ్జామినేషన్స్' సెక్షన్‌కు వెళ్లాలి.
3. అక్కడ 'నీట్ పీజీ' ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
4. 'నీట్ పీజీ 2026' సెక్షన్‌పై క్లిక్ చేసి, 'రిజల్ట్స్' లింక్‌ను ఓపెన్ చేయాలి.
5. ఫలితాల పీడీఎఫ్ ఫైల్ ఓపెన్ అవుతుంది. అందులో మీ రోల్ నంబర్ ద్వారా ఫలితాన్ని సరిచూసుకోవచ్చు.



*** స్కోర్‌కార్డులు, ఆన్సర్ కీ ఎప్పటినుంచంటే..**

అభ్యర్థుల వ్యక్తిగత స్కోర్‌కార్డులను అక్టోబర్ 1, 2026 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని NBEMS తెలిపింది. ఈ స్కోర్‌కార్డులు ఆరు నెలల పాటు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. వీటిని పోస్ట్ లేదా ఈమెయిల్ ద్వారా పంపబోమని, అభ్యర్థులే డౌన్‌లోడ్ చేసుకుని భద్రపరచుకోవాలని బోర్డు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అక్టోబర్ 1న లేదా ఆ తర్వాత ఫైనల్ ఆన్సర్ కీని కూడా విడుదల చేయనున్నారు. అభ్యర్థులు తమ లాగిన్ వివరాలతో ప్రశ్నల ఐడీ, సరైన సమాధానం,

చిన్న వ్యాపారులకు ఊరట.. UPI ఛార్జీలపై NPCI స్పష్టత

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా రూ. 2,000కు మించిన లావాదేవీలపై కొత్తగా విధించిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) దేశంలోని మెజారిటీ వ్యాపారులపై ఎలాంటి ప్రభావం చూపదని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) స్పష్టం చేసింది. డిజిటల్ చెల్లింపులు స్వీకరించే వ్యాపారుల్లో దాదాపు 75 శాతం మందికి ఈ కొత్త నిబంధన వర్తించదని ఎన్‌పీసీఐ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ దిలీప్ అస్బే తెలిపారు. నేడు జరిగిన ఎన్‌బీఐ బ్యాంకింగ్ అండ్ ఎకనామిక్ కాంక్లేవ్‌లో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు. భారత్‌లో ప్రస్తుతం 60 మిలియన్లకు పైగా ప్రత్యేక యూపీఐ మర్చంట్లు ఉన్నారని, వారిలో 75 శాతం మంది ఇప్పటి వరకు ఒక్కసారి కూడా రూ. 2,000 కంటే ఎక్కువ విలువైన లావాదేవీని నమోదు చేయలేదని దిలీప్ అస్బే వివరించారు. ఈ కారణంగా ఎండీఆర్ విధానం వల్ల అత్యధిక శాతం మంది చిన్న, మధ్య తరహా వ్యాపారులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆయన పేర్కొన్నారు. ఈ ఎండీఆర్ భారం అధికంగా పెద్ద వ్యాపార సంస్థలపైనే పడుతుందని అస్బే తెలిపారు. మొత్తం ఎండీఆర్ విలువలో దాదాపు 80 శాతం... వార్షికంగా రూ. 1,000 కోట్ల కంటే ఎక్కువ స్థూల సరుకుల విలువ (జీఎంవీ) కలిగిన వ్యాపారుల నుంచి వస్తుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. మిగిలిన మొత్తంలో దాదాపు సగం... రూ. 1 కోటి కంటే ఎక్కువ వార్షిక జీఎంవీ ఉన్న వ్యాపారాల నుంచి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పెద్ద వ్యాపారుల్లో చాలామంది ఇప్పటికే క్రెడిట్ కార్డ్ చెల్లింపులను అంగీకరిస్తున్నారని, వారికి ఇలాంటి లావాదేవీ ఛార్జీల గురించి అవగాహన ఉందని అస్బే గుర్తుచేశారు. అందువల్ల వారు ఈ అదనపు భారాన్ని కస్టమర్లపై మోపే అవకాశం లేదని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నట్లు తెలిపారు. అయితే, మొత్తం వ్యాపారుల విలువలో దాదాపు 10 శాతం మంది ఈ ఎండీఆర్ భారాన్ని వినియోగదారులకు బదిలీ చేయడానికి ప్రయత్నించే ప్రమాదం ఉందని ఆయన అంగీకరించారు. అయినప్పటికీ, అలాంటి ఛార్జీలు కస్టమర్లపై పడకుండా బ్యాంకులు, పేమెంట్ అగ్రిగేటర్లు, ఇతర భాగస్వాములతో కలిసి ఎన్‌పీసీఐ పర్యవేక్షిస్తుందని హామీ ఇచ్చారు. "వినియోగదారుడిపై ఛార్జీ పడే నిజమైన ప్రమాదం మొత్తం లావాదేవీల విలువలో కేవలం 10 శాతానికే పరిమితం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కొత్త ఎండీఆర్ విధానం వల్ల యూపీఐ లావాదేవీల సంఖ్య లేదా విలువపై గణనీయమైన ప్రభావం ఉండదని దిలీప్ అస్బే ధీమా వ్యక్తం చేశారు.

వరుసగా 3 రోజులు బ్యాంకుల బంద్.. కేంద్రం కీలక నిర్ణయం

దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగ సంఘాలు మూడు రోజుల సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమ ఉద్యోగులు, పెన్షనర్లకు ఇబ్బందులు కలగకుండా సెప్టెంబర్ నెల జీతాలు, పెన్షన్లను ముందుగానే చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల 25వ తేదీనే వేతనాలు అందనున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ ఈ మేరకు ఒక అధికారిక మెమోరాండం విడుదల చేసింది. దీని ప్రకారం, రక్షణ, పోస్టల్, టెలికమ్యూనికేషన్స్ విభాగాలతో సహా అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు శుక్రవారం నాడే జీతాలు చెల్లించనున్నారు. అదే రోజున కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు కూడా పెన్షన్లు అందజేస్తారు. ఈ ముందస్తు చెల్లింపులను అక్టోబర్ బకాయిలలో సర్దుబాటు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.



నేడు గణేష్ నిమజ్జనం.. వైన్ షాప్‌లు బంద్

హైదరాబాద్: గణేష్ నిమజ్జన శోభాయాత్ర శాంతియుతంగా జరిగేందుకు తెలంగాణలోని హైదరాబాద్, సైబరాబాద్, వరంగల్, కరీంనగర్, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో పోలీసులు మద్యం విక్రయాలపై కఠిన ఆంక్షలు విధించారు. సెప్టెంబర్ 25 ఉదయం 6 గంటల నుండి 26 ఉదయం 6 గంటల వరకు వైన్ షాపులు, కల్లు కాంపౌండ్లు, బార్లు మూసివేయాలని ఆదేశించారు. అయితే, స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్బులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చారు.

ఎమ్మెల్యేలపై ఫిక్స్‌డ్ డిపాజిట్... ఎంపీలపై షేర్‌మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్

*** సీనియర్ న్యాయవాది ముకుల్‌రోహత్గీని ఉద్దేశించి సుప్రీం ధర్మాసనం సరదా వ్యాఖ్య**

దిల్లీ: సుప్రీంకోర్టు ధర్మాసనం ముందు గురువారం ఒకదాని తర్వాత ఒకటిగా విచారణకు వచ్చిన రెండు ముఖ్యమైన కేసుల్లో సీనియర్ న్యాయవాది ముకుల్‌రోహత్గీ భిన్నమైన వాద, ప్రతివాది పాత్రలను పోషించడంపట్ల ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. పశ్చిమబెంగాల్‌లో తృణమూల్‌కాంగ్రెస్, దాని చీలిక గ్రూపు మధ్య నడుస్తున్న గుర్తుల వివాదంలో ప్రతివాదివైపు నిలబడి వాదించిన ముకుల్‌రోహత్గీ.. అది పూర్తయిన వెంటనే విచారణకు వచ్చిన దానం నాగేందర్ కేసులో వాది వైపునకు వచ్చి వాదనలు వినిపించడానికి సిద్ధమయ్యారు. అది చూసి జస్టిస్ మోహన.. 'మీరు వెంటనే సైడ్స్ మార్చేశారా' అని నవ్వుతూ అడిగారు. మరో న్యాయమూర్తి జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి... 'మీరు ఎమ్మెల్యేలపై ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఎంపీలపై షేర్‌మార్కెటింగ్ ఇన్వెస్ట్‌మెంట్ చేస్తున్నారు' అని నవ్వుతూ వ్యాఖ్యానించారు. తర్వాత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్.. ఇదో బంపర్ డ్రా అని అన్నారు.



కొరడి గణనాథుడిని దర్శించుకున్న మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని మాటెగావ్-కొరడి గణనాథుడిని మాజీ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన హారతి కార్యక్రమంలో ఇద్దరు నాయకులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక హారతి సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ భాయి రాజన్న, నాళం శ్రీనివాస్ రెడ్డి, సారంగాపూర్ మాజీ ఎంపీపీ మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మహిపాల్, మాజీ ఆత్మ చైర్మన్ పోత రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ పాటిల్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అణిచివేతకు వ్యతిరేకంగా ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



ప్రజా స్ఫూర్తి,భైంసా : నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై, ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చేసిన పోరాటం ఒక వర్గానికో, ఒక సమాజానికో పరిమితం కాదని, నిజాం పాలనలో అణిచివేతకు గురైన ప్రజల హక్కుల కోసం ఆమె ధైర్యంగా పోరాడారని అన్నారు. ఆమె జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడంతో పాటు, హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సభాముఖంగా కోరారు. ఈ అంశాలను రానున్న అసెంబ్లీ సమావేశాల్లో బలంగా ప్రస్తావించి, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల గొంతుకగా తన గళాన్ని వినిపిస్తానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హామీ ఇచ్చారు. వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మండల సీనియర్ నాయకులు, సంఘ సభ్యులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

వర్షానికి పూరిగుడిసె తడిసి ముద్ద.. నిరుపేద కుటుంబం రోడ్డున!

- **కీతవారిగూడెంలో ఇందిరమ్మ ఇల్లు కోసం ఎదురుచూపులు**
- **ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకాశం కల్పించి సొంత ఇంటి కలను నెరవేర్చాలి**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో నిన్నటి నుంచి కురుస్తున్న వర్షాలతో కీతవారిగూడెం గ్రామానికి చెందిన నిమ్మరబోయిన వినోద్ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. పూరిగుడిసెలో నివసిస్తున్న ఈ కుటుంబం వర్షపు నీరు గుడిసెలోకి చేరడంతో కుటుంబ సభ్యులతో సహా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. వర్షం కారణంగా ఇంట్లోని వస్తువులు తడిసిపోవడంతో పాటు, చిన్నారులతో కలిసి కుటుంబం సురక్షితంగా ఉండేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కనీస వసతులు లేక పూరిగుడిసెలో జీవనం సాగిస్తున్న తమలాంటి నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.ఇలాంటి అర్హులైన నిరుపేద కుటుంబాలను అధికారులు గుర్తించి, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకాశం కల్పించి సొంత ఇంటి కలను నెరవేర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

టీబీజీకేఏస్ ధర్నా



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు టీబీజీకేఏస్ యూనియన్ నాయకత్వంలో పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు ఆధ్వర్యంలో హైదరాబాదులోని సింగరేణి భవన్ ముందు ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ బోర్డులను నెలకు మూడుసార్లు నిర్వహించి, వంద శాతం అన్‌ఫిట్ చేయాలి,కార్మికులకు వైద్యపరమైన సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చేయాలని,కార్మికులపై భారంగా ఉన్న పేర్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్‌ను మాఫీ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలి.సెప్టెంబర్ 9వ తేదీన ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘం కాలపరిమితి పూర్తయినందున, సింగరేణిలో వెంటనే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలన్నారు. అనంతరం డైరెక్టర్ ఆపరేషన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం, గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాసరావు, కిరణ్ కుమార్, గిన్నారపు మహేందర్, సురేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

- **తాళ్ల మల్కాపురం – కీతవారిగూడెం మధ్య స్తంభించిన రాకపోకలు.....**
- **తీవ్ర ఇబ్బందుల్లో విద్యార్థులు, నిత్య ప్రయాణికులు.....**
- **కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమంటూ గ్రామస్తుల ఆగ్రహం**
- **నూతన వంతెన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్**

వర్షానికి కొట్టుకుపోయిన తాత్కాలిక బ్రిడ్జి

గరిడేపల్లి , ప్రజాస్ఫూర్తి : మండలంలోని తాళ్ల మల్కాపురం గ్రామ శివారులో నూతన వంతెన నిర్మాణ ప్రాంతం వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక మట్టి వంతెన (డైవర్షన్ రోడ్డు) వర్షపు వరద ధాటికి కొట్టుకుపోయింది. దీంతో తాళ్ల మల్కాపురం - కీతవారిగూడెం గ్రామాల మధ్య ప్రధాన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులో వరద ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. ప్రవాహ ఉధృతిని తట్టుకోలేక తాత్కాలికంగా వేసిన పైపులు, మట్టి రోడ్డు కొట్టుకుపోవడంతో రహదారి తెగిపోయింది. ఫలితంగా ఉదయం నుంచే రెండు గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,మండల కేంద్రానికి వెళ్లే ఉద్యోగులు, నిత్య ప్రయాణికులు అవతలి వైపు వెళ్లలేక తీవ్ర అవస్థలు పడ్డారు. అత్యవసర వైద్య సేవల కోసం రోగులను తరలించాలన్నా వాహనాలు వెళ్లే మార్గం లేకపోవడంతో సమీప గ్రామాల



మీదుగా కిలోమీటర్ల మేర చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోందని స్థానికులు వాపోయారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణం:
వంతెన పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, నాసిరకం పనుల వల్లే ఈ దుస్థితి తలెత్తిందని గ్రామస్తులు మండిపడ్డారు. వర్షాకాలం సమీపించినా శాశ్వత వంతెన పనులను వేగవంతం చేయలేదని, తాత్కాలిక రహదారిని కూడా తూతూమంత్రంగా వేసి వదిలేయడం వల్లే స్వల్ప వరదకే కొట్టుకుపోయిందని ఆరోపించారు. సంబంధిత ఆర్ అండ్ బి, శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి,యుద్ధప్రాతిపదికన తాత్కాలిక రాకపోకలను పునరుద్ధరించాలని, అలాగే నత్తనడకన సాగుతున్న నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజల కష్టాలను తీర్చాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

సీనియర్ జర్నలిస్టు కొప్పు నర్సింహులు కు ఘన నివాళి



హత్నూర , ప్రజా స్ఫూర్తి :సామాజిక ఉద్యమకారుడు, తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, దివంగత సీనియర్ జర్నలిస్టు కామ్రేడ్ కొప్పు నర్సింలు 10వ వర్ధంతి సందర్భంగా హత్నూర్ మండలం దౌల్తాబాద్‌లో స్థానిక జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు. దౌల్తాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొప్పు నర్సింహులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దళిత జర్నలిస్టుల ఫోరమ్ జిల్లా సలహాదారు, సీనియర్ జర్నలిస్ట్ మీనంపల్లి కిషన్‌రావు మాట్లాడుతూ..కొప్పు నర్సింలు నాలుగు దశాబ్దాలుగా మారుమూల గ్రామాల్లోని అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని అన్నారు. సామాజిక న్యాయమే ధ్యేయంగా అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. గ్రామాల్లో పెత్తందారులు సామాన్యుల పట్ల అనుసరించే దుర్మార్గ పోకడలను ఎప్పటికప్పుడు తన కలం ద్వారా ఎండగడుతూ పతాక శీర్షికలతో కథనాలు రాసిన ఘనత కొప్పు నర్సింలుదేనన్నారు. పేద ప్రజలకు సామాజిక సేవలు అందించడంతో పాటు పాలనా యంత్రాంగంతో సంబంధాలు నెరపుతూ అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వనరిగారి వీరేశం, పటేల్ పోచగౌడ్, జైన సత్యం, బడంపేట రామస్వామి, మహమ్మద్ కరీం, రావులకోరి వెంకటేష్, మహమ్మద్ దస్తగిరి, బల్గురి బిక్షపతి, జక్కుల శ్రీనివాస్, నాయికోటి ప్రభాకర్, కొమురగళ్ల నాగేష్, పరమేశుల కిష్టయ్య, మహమ్మద్ జావేద్, మహమ్మద్ అబ్దుల్లా, మహిపాల్, సామాజిక నాయకులు నాగులపల్లి దాను తదితరులు పాల్గొన్నారు..

పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



ప్రజాస్ఫూర్తి, భైంసా: గోదావరి పుష్కరాలకు బాసరకు వచ్చే భక్తులందరికీ అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ బాసరలో పుష్కరాల పనులను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల పార్కింగ్, వీఐపీ, వీవీఐపీ ల పార్కింగ్, హెలిప్యాడ్ నిర్మించనున్న ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాల రాకపోకల సామర్థ్యానికి అనుగుణంగా పార్కింగ్ స్థలాలను ఆయా మార్గాలవారీగా ఏర్పాటు చేయాలన్నారు. ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులన్నీ గడువులోగా పూర్తి చేయాలన్నారు. భక్తుల అవసరాల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. సంబంధిత అధికారులు అంతా పుష్కరాల పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని చెప్పారు. అనంతరం నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఈఈ ఆర్ అండ్ బి సుభాష్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడాకారిణి వర్షితకు ఆర్థిక సహాయం



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : చుంచుపల్లి మండలంలో రుద్రంపూర్ గ్రామానికి చెందిన జాతీయ స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన పోతిరెడ్డి వర్షితకు పలువురు దాతలు ఆర్థిక చేయూత అందించారు. వర్షితకు ఆర్థిక ఇబ్బందులు ఉన్న విషయంపై వచ్చిన వార్తా కథనాలకు స్పందించి దాతలు ముందుకు వచ్చి మొత్తం రూ.17 వేల ఆర్థిక సహాయం అందించారు.రామవరం మాతా శిశు వైద్యశాల వైద్యురాలు డా. మామిడి సుజాత రూ.5,000, జడ్పీహెచ్ఎస్‌లో 199596లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ.3,500, పాఠశాల ఉపాధ్యాయుల తరఫున రూ.2,000 అందజేశారు. అలాగే రుద్రంపూర్ క్లబ్ ఏరియా వాసులు ,పాఠశాల పూర్వ విద్యార్థులు రూ.6,500 ఆర్థిక సహాయాన్ని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బాలాజీ ద్వారా వర్షితకు అందజేశారు. రుద్రంపూర్ ఉప సర్పంచ్ సంతోష్ కుమార్, చిట్టి సంపత్, మహమ్మద్ ఉమర్, సేనాపతి శీనుతో పాటు క్లబ్ ఏరియా వాసులు, పూర్వ విద్యార్థులు, సొప్పరి క్రాంతి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మంచి ప్రదర్శన కనబరిచి రుద్రంపూర్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వర్షితకు ఆర్థిక సహాయం అందించిన దాతలకు ఆమె కోచ్ పొన్నాల పృథ్వీరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. మహారాష్ట్రలో వర్షిత ఈనెల 27 నుండి 29 తేదీలలో మహారాష్ట్రలో ని బాబాసాహెబ్ అంబేద్కర్ మరాఠ్వాడా యూనివర్సిటీ స్పోర్ట్స్ క్యాంపస్, ఛత్రపతి సంభాజీనగర్ జరగబోయే సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్స్ బాలికల విభాగంలో పాల్గొని విజయం సాధించాలని వారు ఆల్ ద బెస్ట్ తెలిపారు.

పేదలందరికీ గూడు కల్పించడమే లక్ష్యం

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ నందు కార్పొరేషన్ పరిధిలోని 29 డివిజన్లకు, 36 మున్సిపల్ వార్డులకు చెందిన ఇండ్లు లేని నిరుపేదలకు లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించే ప్రక్రియ గురువారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ పాతకొత్తగూడెంలో జి2 నిర్మాణ విధానంలో 23 బ్లాకులుగా మొత్తం 828 ఇండ్లు నిర్మాణదశలో ఉన్నాయని, గతంలో కొందరిని లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక జరిగిందని గుర్తుచేశారు. మిగిలిపోయిన 214 మంది అర్హులైన పేదలను ఎలాంటి పక్షపాతం లేకుండా పూర్తి పారదర్శకంగా ప్రజా సమక్షంలో లాటరీ తీసి కేటాయించినట్లు తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామని, మొత్తం 214 ఇండ్లలో 70 ఇండ్లను ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులకు ప్రత్యేకంగా కేటాయించామని పేర్కొన్నారు. మిగిలిన 144 ఇండ్లను ఓపెన్ కేటగిరీకింద పూర్తినిష్పక్షపాతంగా లబ్ధిదారులకు అందజేశామన్నారు. గూడు లేని నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే బాధ్యతగా పనిచేస్తున్నామని, లాటరీలో ఇండ్లు రానివారికి, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో కలెక్టర్ అంకిత్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె .సాబీర్ పాషా,మేయర్ మూడ్ గణేష్, ప్రజా ప్రతినిధులు , అధికారులు పాల్గొన్నారు .

ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగుల గంగారెడ్డి మృతి చెందడం బాధాకరం

ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్



ప్రజా స్ఫూర్తి, భైంసా: ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్ భైంసాకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు గంగారెడ్డి మరణవార్త తెలుసుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్,భైంసాలోని వారి నివాసానికి వెళ్లి,గంగారెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గంగారెడ్డి గారి మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ కష్టసమయంలో కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు.గంగారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ బాధను తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.

ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వీధి నందు వీరయ్య ఆధ్వర్యంలో వీధి వాసులు , కమిటీ సభ్యులు సహకారంతో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కార్యదర్శి విద్యానగర్ కాలనీ ఉపసర్పంచ్ వాసిరెడ్డి మురళి తో పాటు ,సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ కంచర్ల జమలయ్య మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు .అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు వాడపల్లి జకరయ్య, కృష్ణమూర్తి , రమాదేవి, నాగమణి, పూర్ణ, నాగమణి, ఉత్సవ కమిటీ సభ్యులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బోసి గ్రామంలో కర్ర వినాయకునికి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రత్యేక పూజలు



ప్రజాస్ఫూర్తి, భైంసా : నిర్మల్ జిల్లా తానూరు మండలం బోసి గ్రామంలోని ప్రసిద్ధ కర్ర వినాయకుని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు పూజారులు, గ్రామస్తులు స్వాగతం పలికారు. స్థానిక శివాలయంలోని గణేశునికి, శివునికి పూజలు చేశారు. అనంతరం కలెక్టర్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

శ్రీకృష్ణవేణి పాఠశాలలో రెడ్ కలర్ డే



ప్రజాస్ఫూర్తి: వనపర్తి జిల్లా : పెబ్బేరు మండల కేంద్రంలోని శ్రీకృష్ణవేణి హై స్కూల్ లో గురువారం ప్రీ ప్రైమరీ కి సంబంధించిన విద్యార్థులచే రెడ్ కలర్ డేను నిర్వహించారు. ఈ రెడ్ కలర్ డే కు సంబంధించి విద్యార్థులు వివరించారు. పాఠశాల యాజమాన్య సభ్యుడు ఎం.రాఘవేందర్ గౌడ్ ఎరుపు రంగు యొక్క విశిష్టత గురించి విద్యార్థులందరికీ వివరించారు. ఎరుపు అంటే బలం, ఆధ్యాత్మికత తదితర విషయాలు విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. విద్యార్థులందరూ చాలా ఉల్లాసంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు ధరణి, తేజ, భవాని, ఇతర ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా బాస వరలక్ష్మి ప్రమాణ స్వీకారం

ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలిగా షాద్‌నగర్‌కు చెందిన బాస వరలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. షాద్‌నగర్‌లోని పద్మశాలి భవన్‌లో గురువారం నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. పద్మశాలి సంఘం నాయకులు, మహిళా ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన జిల్లా మహిళా అధ్యక్షురాలికి అభినందనలు తెలిపారు. గత నెలలో జరిగిన రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం సమావేశంలో బాస వరలక్ష్మిని జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో షాద్‌నగర్ పద్మశాలి భవన్‌లో అధికారికంగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మచ్చ సుధాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బాస వరలక్ష్మిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా



సంఘం నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాస వరలక్ష్మి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షుడు మచ్చ సుధాకర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించడం గర్వంగా ఉందన్నారు. పద్మశాలి సంఘాల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. షాద్‌నగర్ నుంచి తనను జిల్లా స్థాయి బాధ్యతలకు ఎంపిక చేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో మహిళలకు సంబంధించిన సమస్యలు, వారి ప్రాధాన్యత, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించేందుకు ముందుంటానని ఆమె తెలిపారు. మహిళల సమస్యలను సంఘం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్న బాలరాజు, జిల్లా కోశాధికారి బాస రాజేందర్, ఉపాధ్యక్షులు సిల్వర్ బిక్షపతి, ఏరువ రమేష్, గున్నాల చంద్రశేఖర్, విజ్జుల చిన్నయ్య, ఇస్నోగారి రామస్వామి, పల్నాటి లక్ష్మీనారాయణ, అడ్డేట్ల రాజు, భువనగిరి భాస్కర్, ఎంజాల నరేందర్, దాస రమేష్, పాలాది శివకుమార్, ఎదరే కృష్ణయ్య, పాలాది శ్రీనివాస్, పాలాది ఆంజనేయులు, ఇష్నాగారి హరికుమార్, శ్రీరాం మురళి, సాక రాములు, మునగపాటి నరసింహులు, పల్లాటి వేణుగోపాల్, ఎంజాల ఆంజనేయులు, చెరుకు రాములు, భాష గంగాధర్, తిలక్ శ్రీరామ్, వెంకటేశం, నాగుల యాదగిరి, చెరుకు మహేలింగం, షాద్‌నగర్ మహిళా అధ్యక్షురాలు ఒగ్గు స్వాతి, 16వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి, కార్యదర్శి పల్లాటి ధనలక్ష్మి, మాజీ కార్యదర్శి భువనగిరి కావ్య, మాజీ కమిటీ సభ్యులు భాగ్యరేఖ, ఏలూరి వసంత, పల్లాటి స్వప్న, చెరుకు జయమ్మ, పల్లాటి సౌమ్య, జ్యోతి, అల్లాడా అపర్ణ, స్వర్ణలత, రేఖ టైలర్, కృష్ణవేణి తదితర మహిళా ప్రతినిధులు, సంఘం సభ్యులు పాల్గొని నూతన జిల్లా మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులు వసూలు చేస్తున్న ఇంటి నల్ల పన్నులు



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి: కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండలం,ముదిమాణిక్యం గ్రామంలో,బిల్ కలెక్టర్ల హవా నడుస్తోంది. రాజకీయ పలుకుబడితో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పంచాయతీకి చెడ్డపేరు తెస్తున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిల్ కలెక్టర్లు తమకు అనుకూలమైన వారైతే సరైన డాక్యుమెంట్స్ లేకపోయినా ఇంటి పన్నులకు సిఫార్సు చేస్తారని, లేకపోతే ఇంటి పన్నులు ఇవ్వకుండా ప్రజలను ఇలా ఇబ్బందులు పెడుతుంటారని, గ్రామపంచాయతీ వచ్చిన వారిపై తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన ఇంటి నల్ల బిల్లులు, గ్రామ పారిశుద్ధ కార్మికులచే వసూలు చేపిస్తున్న దృశ్యం నేడు చర్చనీయాంశమైది. సుమారు లక్ష దగ్గరలో ప్రభుత్వం చే తబత్యాలు అందుకుంటున్న, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను బిల్లుల వసులకు పంపడం, గ్రామపంచాయతీ ఆదాయానికి గండి పడే అంశంల కనిపిస్తుంది. బిల్ కలెక్టర్ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు, గ్రామ కార్యదర్శి, గ్రామ పాలన అధికారులకు, తెలిసే జరుగుతుందా తెలియక జరుగుతుందా రానున్న కాలంలో వేచి చూడాలి. కలెక్టర్ కమ్రుద్దీన్ గ్రామపంచాయతీని తల గుప్పెట్లో తీసుకొని, వ్యవహరిస్తున్నాడని విమర్శలు వెలువెత్తుతున్నాయి. బిల్ కలెక్టర్ పై సమగ్ర విచారణ జరిపి గ్రామపంచాయతీ ఆదాయానికి గండిపడకుండా చూడాలని గ్రామంలోని పలువురు, అభిప్రాయపడుతున్నారు.

బుల్లెట్ బండి గెలుచుకున్న బత్తుల మల్లేష్ పూజిత

*** పాట్టి శ్రీరాములు సెంటర్‌లో ఉత్కంఠగా సాగిన లక్కీ డ్రా**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాధి, జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి, 21వ వార్డు కౌన్సిలర్ పోలగాని బాలుగౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో పీఎస్ఆర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని, యువత ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తుల్లో మరింత ఉత్సాహం నెలకొంటుందని వారు పేర్కొన్నారు. అనంతరం ఉత్కంఠగా నిర్వహించిన లక్కీ డ్రాలో కేసరం గ్రామానికి చెందిన బత్తుల మల్లేష్ పూజిత దంపతుల పేరుపై బుల్లెట్ బైక్‌తో పాటు 21 కిలోల లడ్డూ బహుమతి లభించింది. శ్రీరామ్‌సాయిరాం సంధ్య దంపతులు 26 కిలోల లడ్డూను రూ.33 వేల వేలంపాటలో దక్కించుకున్నారు. లక్కీ డ్రా ఫలితం కోసం భక్తులు ఆసక్తిగా ఎదురుచూడగా, విజేతల పేర్లు ప్రకటించడంతో కార్యక్రమం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో పీఎస్ఆర్ యూత్ కమిటీ సభ్యులు మురళి (చంటి), నరేష్, సైదులు, గణేష్, సాయిదీప్, మహేష్, నవీన్, వంశీ, శ్యామ్, కిషోర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి మండలంలో సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో కు వినతి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి మండలంలో కుతుబుషాపురం రామాలయం లో పబ్లిక్ టాయిలెట్స్ కట్టరాదని భక్తులకు అసౌకర్యంగా ఉంటదని అలాగే పొనుగోడు గ్రామంలో కడుతున్నటువంటి వేణుగోపాల స్వామి దేవాలయంలో మరుగుదొడ్లు మెట్ల ఎదురుగా కట్టవద్దని బయట ఖాళీ ప్లేస్ లో కడితే భక్తులకు ఇబ్బంది ఉండదని గరిడేపల్లి మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో ఆర్ సరోజ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సోమయ్య, సూర్యాపేట జిల్లాఓబిసి ప్రధాన కార్యదర్శి కొప్పు లక్ష్మీనారాయణ, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు జనగల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సూర్యాపేట జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కాంపాటి రాజు, గరిడేపల్లి మండల భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు నర్సింగ్, నాగ సైదులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రావుల ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికలకు 31 నామినేషన్లు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: భారత రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖకు సంబంధించి ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జె. సునిత ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం నాటికి 35 మంది అభ్యర్థులకు నామినేషన్ ఫారాలు అందజేయగా, 31 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల అధికారి పర్యవేక్షణలో పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించారు. నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితా ప్రచురణ తదితర ఎన్నికల ప్రక్రియలు నిర్దేశించిన షెడ్యూల్, నియమావళి ప్రకారం నిర్వహించబడతాయని ఎన్నికల అధికారి జె. సునీత తెలిపారు.

బాలానగర్ పరిధిలో బీహార్ ప్లంబర్ మిస్సింగ్



బాలానగర్, ప్రజాస్ఫూర్తి : పని కోసం బీహార్ రాష్ట్రం నుండి నగరానికి వచ్చిన ఓ ప్లంబర్ అనుమానాస్పద రీతిలో అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. బాలానగర్ సీఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌లోని తేఫ్రేట్ జిల్లాకు చెందిన ముకేష్ సింగ్ (39) తన ముగ్గురు మిత్రులతో కలిసి ఉపాధి నిమిత్తం ఈ నెల సెప్టెంబర్ 2న హైదరాబాద్ వచ్చారు. బాలానగర్ డీమార్ట్ సమీపంలో ఉన్న 'ఏ2ఏ' కంపెనీలో వీరు పనికి కుదిరారు. రెండు రోజుల పాటు కంపెనీలోనే పనిచేసిన అనంతరం, ముకేష్ మిత్రులు పని నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లగా, ముకేష్ మాత్రం అక్కడే ఉన్నాడు.ఈ నెల 7వ తేదీ సాయంత్రం సుమారు 7' గంటల సమయంలో పని ముగించుకుని కంపెనీ సూపర్‌వైజర్ శివ, మరికొందరు సిబ్బందితో కలిసి ముకేష్ బాలానగర్ ప్రధాన రహదారి వరకు కలసి వచ్చాడు. ఆ తర్వాత నుంచి ముకేష్ సింగ్ ఆచూకీ లభించకపోవడంతో పాటు ఆయన మొబైల్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అయింది. ఎంత వెతికినా సమాచారం లేకపోవడంతో ఆందోళన చెందిన ముకేష్ కుటుంబ సభ్యులు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని, సిసిటివి ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు వేగవంతం చేశారు. చిత్రంలో ఉన్న వ్యక్తి లేదా ముకేష్‌సింగ్‌కు సంబంధించిన ఎలాంటి ఆచూకీ తెలిసినా వెంటనే తమకు 9490617114 / 8019133291 సమాచారం అందించాలని బాలానగర్ సీఐ ప్రశాంత్ ప్రజలను కోరారు.

కన్‌సాన్‌పల్లిలో లడ్డు వేలం రూ.46,800

- లడ్డును కైవసం చేసుకున్న బీఆర్ఎస్ నాయకుడు ధీరజ్‌రెడ్డి

- గ్రామ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన వినాయక లడ్డు



అందోలు, ప్రజాస్ఫూర్తి : అందోలు మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి గ్రామంలోని దుర్గా భవాని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినయక నవరాత్రి ముగింపు సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాట రికార్డును పలికింది. అత్యధిక ధరను పలకడంపై లడ్డు వేలం పాట భక్తుల్లో ఉత్సహాన్ని నింపింది. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు సోమన్నగారి ధీరజ్‌రెడ్డి వేలం పాటలో పాల్గొని రూ.46,800 భారీ ధరకు 10 కిలోల లడ్డును సొంతం చేసుకున్నాడు. లడ్డు వేలం పాట ఆద్యంతం వరకు పోటాపోటీగా సాగుతుండడంపై వేలం పాట ఎక్కడా ముగుస్తుందనే టెన్షన్ అక్కడున్నవారిలో మొదలైంది. లడ్డు వేలం ఇద్దరి మధ్య కొనసాగిన చివరగా ధీరజ్‌రెడ్డి సొంతం చేసుకున్నాడు. గ్రామ చరిత్రలోనే వినాయక లడ్డు వేలం అత్యధిక ధరను పలకడంపై గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. వినాయక ఉత్సవ కమిటీ సభ్యుల్లో కొత్త ఉత్సహాన్ని నింపింది.ఈ సందర్భంగా లడ్డును దక్కించుకున్న ధీరజ్ రెడ్డిని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి లడ్డును ఆయనకు అందజేశారు.

*** వైభవంగా వినాయక నిమజ్జనం**

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజుల పాటు సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. నిమజ్జన శోభాయాత్ర అందరినీ ఆకట్టుకుంది. మెదక్ జిల్లా తూప్రాన్ ప్రాంతానికి చెందిన మహిళల డ్యాన్సులు అలరించాయి. ఫోక్ సాంగ్స్ తోపాటు భక్తి పాటలపై చేసిన డ్యాన్సులు అందరినీ అకట్టుకున్నాయి. మొదటి సారి మహిళ డ్యాన్సర్లు వినాయక శోభాయాత్రలో పాల్గొనడంతో వారిని చూసేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని గణేషుడి శోభాయాత్రలో పాల్గొన్నారు. యువకులు, చిన్నారులు కేరింతలతో సందడి చేశారు.

వర్షం వరద నీటితో రోడ్డుకు కోత, సూచిక బోర్డ్ ఏర్పాటు చేసిన పోలీస్

*** పరిసర గ్రామాల్లో దండోరా టామ్ టామ్ చేయించిన పోలీస్.**

*** హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన గరిడేపల్లి పోలీస్.**

*** జాగ్రత్తలు జారీచేసిన ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్ళమల్కాపురం నుండి కీతవారిగూడెం వెళ్లే రహదారిపై ఉన్న బ్రిడ్జి వద్ద భారీ నీటి ప్రవాహం కారణంగా రోడ్డు కోతకు గురై పెద్ద గుంత పడింది. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, ప్రజల భద్రతను దృష్ట్యా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ రహదారిని తాత్కాలికంగా మూసివేయడం జరిగింది ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. కీతవారిగూడెం మరియు పరిసర గ్రామాలకు వెళ్లే ప్రజలు, వాహనదారులు కొత్తగూడెం మీదుగా ఉన్న ప్రత్యామ్నాయ మార్గాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నాము అన్నారు. ఈ రూట్ డైవర్షన్ (మార్పు) గురించి ఇప్పటికే గ్రామ ప్రజలకు అర్థమయ్యేలా టామ్ టామ్ ద్వారా చాటింపు వేయించాము. అలాగే వాహనదారుల సౌకర్యార్థం సదరు బ్రిడ్జి ప్రాంతంలో ఫ్లెక్స్ బ్యానర్లు మరియు సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ అన్నిరకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం అక్కడ పరిస్థితి పూర్తిగా అదుపులో ఉన్నది. ప్రజలు మరియు వాహనదారులు పోలీస్ సిబ్బందికి సహకరించి, ప్రత్యామ్నాయ మార్గంలో ప్రయాణించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

- **6 మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులు..**
- **అనుమతి లేని ల్యాబ్, క్లినిక్, ఎక్స్రే కేంద్రం సీజ్.**

స్టేషన్ ఘన్‌పూర్‌లో వైద్య శాఖ కొరడా



స్టేషన్ ఘన్‌పూర్/జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు,మెడికల్ షాపులపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డి.ఎం.హెచ్.ఓ) డాక్టర్ వాణిశ్రీ, జిల్లా ఔషధ నియంత్రణ అధికారుల బృందం గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలు, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న 6 మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అలాగే సాయిశ్రీ క్లినిక్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న రోగ నిర్ధారణ ల్యాబ్‌ను, రాజరాజేశ్వరి మెడికల్ షాప్ వెనుక భాగంలో నిర్వహిస్తున్న క్లినిక్‌ను, జగన్ కట్ట దవాఖానలో అనుమతి లేకుండా నడుపుతున్న ఎక్స్‌రే కేంద్రాన్ని అధికారులు తక్షణమే సీజ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. తనిఖీల్లో ఔషధ నియంత్రణ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రాజ్యలక్ష్మి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఆలే బాలకిషన్ (జనగామ), పి.పావని (భూపాలపల్లి),యు.ఉపేందర్ (వరంగల్), స్థానిక వైద్యాధికారి డాక్టర్ పి.శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ జిల్లా మేనేజింగ్ కమిటీ ఎన్నికల బరిలో పంచాయతీ కార్యదర్శి మొగులోజు రాకేష్



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:ప్రముఖ అంతర్జాతీయ సేవా సంస్థ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి మొగులోజు రాకేష్ తన నామినేషన్ పత్రాలను అధికారికంగా గురువారం దాఖలు చేశారు.ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ సేవా దృక్పథంతో సమాజానికి మరింత విస్తృతంగా సేవలందించేందుకే తాను ఈ ఎన్నికల బరిలో నిలిచినట్లు స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు,ఉద్యోగుల గళాన్ని జిల్లా స్థాయి సేవా వేదికపై సగర్వంగా వినిపించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.తోటి ఉద్యోగుల సహకారం,ఉద్యోగ సంఘాల ప్రోత్సాహం తనపై బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. నామినేషన్ దాఖలు సందర్భంగా తనకు మార్గదర్శనం చేసి,ఆశీస్సులు అందజేసిన జిల్లా పంచాయతీ అధికారి, జెడ్పీ సీఈఓ, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్,ఎంపీడీవోలు,ఎంపీఓలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.రెడ్ క్రాస్ సొసైటీలో లైఫ్ మెంబర్‌షిప్ కలిగిన ఉద్యోగులు, సభ్యులు,శ్రేయోభిలాషులందరూ తమ అమూల్యమైన మద్దతును అందించి భారీ మెజారిటీతో గెలిపించాలని గుండ్లపల్లి కార్యదర్శి మొగులోజు రాకేష్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీజీఈజేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి,టీఎన్జీఓ కరీంనగర్ కార్యదర్శి సంగం లక్ష్మణరావు, రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ మాజీ చైర్మన్ శ్రీ కేశవరెడ్డి, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు గోదారి అజయ్ తదితర ప్రముఖులు ప్రత్యక్షంగా పాల్గొని రాకేష్‌కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

నేరెళ్ల శారదకు శుభాకాంక్షలు తెలిపిన బీసీ నేతలు



మేడ్చల్, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమితులైన నేరెళ్ల శారదకు తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఓబీసీ కన్వీనర్ ధనలక్ష్మి, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం అధ్యక్షుడు జి. రవి ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల గౌరవం, భద్రత, సాధికారత, సంక్షేమం కోసం నేరెళ్ల శారద సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో ఆమె విజయవంతంగా కొనసాగాలని కోరారు.

రేకులబావి వద్ద గుర్తు తెలియని మృతదేహం



మేడ్చల్, ప్రజాస్ఫూర్తి: మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేకులబావి చౌరస్తా సమీపంలో ఎన్‌హెచ్-44 పక్కన ఉన్న చిన్న కాలువలో సుమారు 45 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సెప్టెంబర్ 23న సాయంత్రం 6 గంటలకు మృతదేహాన్ని గుర్తించారు. కుళ్లిన స్థితిలో ఉన్న మృతుడు నల్లరంగు లుంగీ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గుర్తింపు పత్రాలు లభించకపోవడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వివక్ష అంతం సమానత్వమే లక్ష్యం

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: సమాజంలో నెలకొన్న కుల, మత వివక్షను రూపుమాపేందుకు ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలని,సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 153వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు సతీసహగమన దురాచారానికి వ్యతిరేకంగా, మహిళలకు విద్యను అందించాలనే ఉన్నత లక్ష్యంతో,వివక్షతకు వ్యతిరేకంగా పూలే సత్యశోధక్ సమాజ్ ను స్థాపించారని గుర్తు చేశారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే కీలక సమావేశం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: నియోజకవర్గంలో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కీలక అడుగు వేశారు.గురువారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,అటవీ శాఖ అధికారి బి.లావణ్యలతో కలిసి,రెవెన్యూ, అటవీ భూ సమస్యల పరిష్కారంపై ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరు,కేసముద్రం,ఇనుగుర్తి,నెల్లికుదురు,మహబూబాబాద్ మండలాల్లో ఉన్న భూ వివాదాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.తమ పరిధిలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రతి నెలా సమన్వయ సమావేశం నిర్వహించాలని సూచించారు.ముఖ్యంగా గూడూరు మండలం గుండెంగా భూ సమస్య, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల జాప్యం, నెల్లికుదురు మండలం జాంగ్ సిపాయి భూముల వివాదం,కేసముద్రం మండలం ఆలేరు, నరసింహుల గూడెం ప్రాంతాల్లోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.అలాగే, మహబూబాబాద్ మండలంలో ఎక్స్ సర్వీస్ మెన్ లకు కేటాయించిన భూములను పరిరక్షించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్,డీఆర్ఓ నాగలక్ష్మి, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓలు రాజేశ్వరి,గణేష్, ఆయా మండలాల తహసీల్దార్లు రాజేశ్వర్,గుండు వివేక్,నాగ భవాని, రాజు,నలిని, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న నాయకుడు చిరునవ్వులు చిందించిన ఆడబిడ్డలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నాయకుడిగా, కేసముద్రం కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ నిరూపించుకున్నారు. ఉప్పరపల్లి కాళోజి నగర్ లో,గణేష్ మిత్రమండలి ఉత్సవాల్లో భాగంగా, ఆడబిడ్డలకు కోలాటం డ్రెస్సులను బహుకరించారు.గతేడాది ఉత్సవాల్లో,ఆడబిడ్డలు కోలాటం ఆడటం చూసి, డ్రెస్సులు ఇస్తానని ఆయన మాట ఇచ్చారు.ఏడాది తర్వాత, ఆ మాటను నిలబెట్టుకుని డ్రెస్సులు అందించడంతో, ఆడబిడ్డలు సంతోషం వ్యక్తం చేశారు.గణేష్ ఉత్సవాల్లో, సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించాలని, ఆయన అన్నారు. అలాగే,జెనిగల అనూష, అనిల్ కుమార్ దంపతులు సౌండ్ సిస్టం బహుకరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏర్పుల సునీత, ఉప సర్పంచ్ ఆవుల ఐలయ్య, మిత్రమండలి అధ్యక్షులు ఆవుల రాజు, జెనిగల నరేష్, గంగరబోయిన శ్రీను, ఏర్పుల కృష్ణమూర్తి, ఆవుల సంతోష్, కొమ్మనబోయిన రంజిత్, గోనె మోహన్ రెడ్డి, బోనగిరి యాకస్వామి, అల్లి రమేష్, తోట భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రాపిడో ఆటో డ్రైవర్లకు ఇబ్బందులు పరిష్కరించాలని సీ.ఐ కి వినతి



జనగామ,ప్రజాస్ఫూర్తి : రాపిడో ద్వారా ప్రయాణికులను తీసుకెళ్తున్న ఆటో డ్రై వర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరి ష్కరించాలని కోరుతూ రాపిడో ఆటో డ్రైవర్లు పట్టణ సీ.ఐ సత్యనారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. రైల్వే స్టేషన్, బస్టాండ్‌తో పాటు స్థానిక ఆటో స్టాండ్ల వద్ద ప్రయాణికులను ఎక్కించు కునే సమయంలో స్థానిక ఆటో యూని యన్ల నుంచి ఇబ్బందులు ఎదురవుతు న్నాయని తెలిపారు. రాపిడో ఆటోలను అడ్డుకోవడం, ప్రయాణికులను ఎక్కిం చుకునే సమయంలో డ్రైవర్లను ఇబ్బం దులకు గురిచేస్తున్నారని సీఐ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తమ ఉపాధికి ఆ టంకం కలుగుతోందని పేర్కొన్నారు. రా పిడో, స్థానిక ఆటో డ్రైవర్ల మధ్య నెలకొ న్న సమస్యలను పోలీసులు జోక్యం చే సుకుని పరిష్కరించాలని కోరారు.రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాల్లో ఘర్షణలకు తావులేకుండా అన్ని వర్గాల ఆటో డ్రైవ ర్లకు సమానంగా అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సులేమాన్, దస్తగిరి, జలీ ల్, విజయ్, అస్లాం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షంలోనూ ఘనంగా వినాయక నిమజ్జన స్వాగత వేడుకలు



జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణంలో వి నాయక నిమజ్జన వేడుకలు ఉత్సాహం గా కొనసాగాయి. భారీ వర్షం కారణంగా కొంతమేర ఇబ్బందులు ఎదురైనా పోలీ స్ యంత్రాంగం, పవర్ డిస్ట్రిబ్యూషన్ అధికారులు సమన్వయంతో పరిస్థితు లను సమర్థవంతంగా చక్కదిద్ది నిమజ్జ న కార్యక్రమాలు విజయవంతంగా జరి గేలా చర్యలు చేపట్టారు. విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ)ఆధ్వర్యంలో బస్ స్టాండ్ చౌరస్తాలో ప్రత్యేక స్వాగత వేదిక ఏర్పాటు చేసి నిమజ్జనానికి తరలివచ్చి న గణనాథులకు ఘనంగా స్వాగతం ప లికారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గణనాథులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజా మహేంద్ర నాయక్ ఐపీఎస్, ఏసీపీ, సీఐ, ఎస్ఐలు, పోలీసు సిబ్బం ది, వీహె చ్‌పీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లక్కీడ్రా ద్వారా లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు

– పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక: ఎమ్మెల్యే కూనంనేని



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 27 డివిజన్లకు చెందిన అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు పెద్దమ్మతల్లి ఆలయ ఫంక్షన్‌హాల్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, మేయర్ మూడ్ గణేష్ సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా చేపట్టారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 360 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతించింది. పది బ్లాకుల్లో ఒక్కో బ్లాక్‌లో 36 ఇళ్ల చొప్పున మొత్తం 360 ఇళ్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 27 డివిజన్ల నుంచి వీటి కోసం 4,611 దరఖాస్తులు అందగా, క్షేత్రస్థాయిలో విచారణ, అర్హతల పరిశీలన అనంతరం 1,254 మందిని అర్హులుగా గుర్తించారు. అందుబాటులో ఉన్న ఇళ్ల సంఖ్య కంటే అర్హుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో లక్కీ డ్రా విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ గతంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ప్రక్రియ కొన్ని కారణాల వల్ల ఆలస్యమైందని, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందించే ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. లక్కీ డ్రా ప్రక్రియను ప్రజల సమక్షంలో ప్రత్యక్షంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, రిజర్వేషన్ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన వారిలోనే లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కొత్తగూడెం ఆర్డీవో మధు, కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కార్పొరేటర్లు, తహసీల్దార్ దారాప్రసాద్, గృహ నిర్మాణ శాఖ పీడీ సవేరాం, ఇందిరమ్మ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అర్హులు, ప్రజలు సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

* కొత్తగూడెంలో 214 మంది లబ్ధిదారుల ఎంపిక

కొత్తగూడెం మండలంలో మిగిలి ఉన్న 214 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం గురువారం కొత్తగూడెం క్లబ్‌లో లక్కీ డ్రా నిర్వహించారు. మొత్తం 756 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఉండగా, ఇప్పటికే 542 ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక పూర్తయింది. మిగిలిన 214 ఇళ్లను ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 10లోని మార్గదర్శకాలకు అనుగుణంగా కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

డ్రగ్స్ మహమ్మారిపై ఏపూరి దండోరా

* సెప్టెంబర్ 29 సభను చారిత్రాత్మకం చేయాలి
* యుద్ధనౌక డా. ఏపూరి సోమన్న



నల్గొండ,ప్రజాస్ఫూర్తి: యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు అందరూ ఏకమై దండోరా వేయాల్సిన సమయం ఆసన్నమైందని యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న పిలుపునిచ్చారు. డ్రగ్స్ పై ఏపూరి దండోరా సభను విజయవంతం చేయడానికి గురువారం నల్గొండ లోని పీఆర్టీయు భవన్ లో నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. టీఎస్ ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గూడపూరి సంజయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు, ఉద్యోగ సంఘాల నాయకులు భారీగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. ఏపూరి సోమన్న మాట్లాడుతూ ఈరోజు తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ మత్తులో యువత భవిష్యత్తు నాశనమవుతోంది. ఇది కేవలం ఒక కుటుంబ సమస్య కాదు, సమాజ సమస్య. పాఠశాలలు, కళాశాలల దగ్గర కూడా డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతోంది. దీనిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నా, ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఉంది. అందుకే 'డ్రగ్స్ పై ఏపూరి దండోరా' అనే నినాదంతో సెప్టెంబర్ 29న గడియారం సెంటర్లో పెద్ద ఎత్తున మహాసభ నిర్వహిస్తున్నాం. ఈ సభ కేవలం మాటలకు పరిమితం కాదు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి గడపకు చైతన్యాన్ని తీసుకెళ్లే సభ. ప్రతి తల్లిదండ్రి,ప్రతి విద్యార్థి,ప్రతి యువకుడు ఈ సభలో భాగస్వామి కావాలి. గ్రామ గ్రామాన డ్రగ్స్ పై దండోరా వేయాలి. సెప్టెంబర్ 29 సభను రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గూడపూరి సంజయ్, గట్టిగుండ్ల రవి, ఏపూరి ఫౌండేషన్ సీనియర్ నాయకులు, పాలడుగు నాగార్జున, కెవిపిఎస్ ఒకరం శ్రీను , ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షుడు మేడి నరసింహ, టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కందుల మోహన్,ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుల్లెంల సందీప్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్ధన్ గౌడ్ , బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు తలారి రాంబాబు ,డి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు కట్టిల శివకుమార్ ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుడుతాల నాగరాజు తెలంగాణ మాదిగ స్టూడెంట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల సురేష్, స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొజ్జ దేవయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఎరోళ్ళ శ్రీను ,కొండ కేలీష్, పెరిక అంజి, కొండ మహేష్, నిఖిల్, అశోక్, రవి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం

– ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ రోహిత్ రాజు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:జిల్లాలో గణేష్ నిమజ్జన వేడుకలు అట్టహాసంగా జరుగుతున్నాయి. గత రెండు రోజులుగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను భద్రాచలంలోని గోదావరి నదిలో నిమజ్జనం చేస్తున్నారు.నిమజ్జనాల కోసం అధికారులు భారీ క్రేన్‌లను, పడవలను ఏర్పాటు చేశారు. భక్తులు మండపాలలో వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు, హోమాల అనంతరం గ్రామాల్లో శోభాయాత్రలు నిర్వహించి వాహనాలపై గోదావరికి తరలించారు. భద్రాచలంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు గురువారం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో పాటు సంబంధిత శాఖల అధికారులతో కలిసి పర్యవేక్షించారు. వర్షాకాలం నేపథ్యంలో నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి జాప్యం, అంతరాయం కలగకుండా అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. భక్తుల రాకపోకలు, విగ్రహాల తరలింపు, ట్రాఫిక్ నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో డీఎస్పీ అరుణ్ కుమార్, పోలీసు అధికారులు, రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అధికారులు, ఇతర శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. కాగా గణేష్ నిమజ్జనాల నేపథ్యంలో జిల్లాలో గురువారం మద్యం దుకాణాలను మూసివేశారు.

గ్రామాల అభివృద్ధి, వయోవృద్ధుల సాధికారతే లక్ష్యం: కలెక్టర్ కె.హరిత



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి: గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులను గ్రామసభల ద్వారా గుర్తించి పక్కా ప్రణాళికలు రూపొందించాలని, అలాగే వయోవృద్ధుల సంక్షేమం కోసం చేపడుతున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత పిలుపునిచ్చారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. వీబీజీ రామ్‌జీ పథకం కింద అందుబాటులో ఉన్న 370రకాల పనుల ద్వారా అంగన్‌వాడీలు, పంచాయతీ భవనాలు, పాఠశాలల మరుగుదొడ్లు, మురుగుకాలువలు వంటి మౌలిక వసతులను కల్పించడంతో పాటు, 'జలసిరి' పథకం ద్వారా నీటి నిల్వ కుంటల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించి, ఇప్పటికే మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇదే సమయంలో ఈ నెల 24 నుండి అక్టోబర్ 1 వరకు 'సుదీర్ఘ జీవితాల కోసం వ్యవస్థలను పునరాలోచించడం' అనే నినాదంతో వయోవృద్ధుల సంక్షేమం, సాధికారత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వయోవృద్ధుల ఆరోగ్యం, సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, వృద్ధాశ్రమాల నిర్వహణ, అంతర్‌తరాల అనుబంధంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, నడక పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నామని, పృద్ధులకు సహాయం, సమాచారం కోసం 'ఎల్డర్ లైన్ 14567'ను సంప్రదించాలని సూచించారు. అనంతరం గ్రామాల పారిశుధ్యం, మరుగుదొడ్ల వినియోగంపై అధికారులతో కలెక్టర్ ప్రతీజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి తదితర అధికారులు పాల్గొన్నారు.

* వివరాలు వెల్లడించిన ఎస్పీ నితికా పంత్

ఆభరణాల కోసమే వృద్ధురాలి హత్య



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి:బంగారు ఆభరణాల కోసం 80 ఏళ్ల వృద్ధురాలిని హత్య చేసిన ఘటనలో ప్రధాన నిందితుడితో పాటు, ఆభరణాల విక్రయానికి సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 4 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1,500 నగదు, రక్తపు మరకలు ఉన్న బండరాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు.

బంధువే పథకం పన్నాడు..

ఆసిఫాబాద్ మండలం బూరుగూడ గ్రామానికి చెందిన మేకర్తి మల్లక్క (80) భర్త సాంబయ్య. ఆమె ఇంట్లో ఒంటరిగా నివసించేది. ఈ విషయం తెలిసిన ఆమె సమీప బంధువు మేకర్తి ధనుంజయ్ (34) ఆమె వద్ద బంగారు ఆభరణాలు ఉన్నట్లు గుర్తించాడు. తన వ్యక్తిగత అవసరాలకు డబ్బు కావడంతో వాటిని దొంగిలించాలని పథకం వేశాడు. అయితే తాను బంధువు కావడంతో మల్లక్క తనను గుర్తించే అవకాశం ఉందని భావించి ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు.

బండరాయితో దాడి..

ఆగస్టు 30న రాత్రి 10.30 గంటల సమయంలో మల్లక్క ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ధనుంజయ్ లోపలికి ప్రవేశించాడు.అక్కడ ఉన్న బండరాయితో ఆమె తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం ఆమె చెవులకు ఉన్న బంగారు కమ్మలను తీసుకున్నాడు. బీరువాను పగులగొట్టి ఇతర విలువైన వస్తువుల కోసం వెతికాడు. మృతదేహాన్ని ఎవరూ గుర్తించకుండా ఉండేందుకు మరో గదిలో వంట చెరకు కోసం ఉంచిన కర్రలతో కప్పి అక్కడి నుంచి పరారయ్యాడు.

* ఆభరణాల విక్రయానికి సహకారం..

హత్య అనంతరం ధనుంజయ్ వద్ద ఉన్న బంగారు కమ్మలను విక్రయించేందుకు ఆసిఫాబాద్‌లోని మహావీర్ కలెక్షన్స్‌లో పనిచేస్తున్న నామేవత్ ప్రవీణ్ (22) సహకరించినట్లు పోలీసులు తెలిపారు. రాపర్తి మహేష్ (28) ఆభరణాలను తన వద్ద ఉంచుకున్నాడని, వాటి విక్రయం ద్వారా వచ్చిన నగదును ధనుంజయ్ పొందినట్లు దర్యాప్తులో వెల్లడైందని ఎస్పీ తెలిపారు.

* ముగ్గురి అరెస్టు..

ఈ కేసులో ప్రధాన నిందితుడు మేకర్తి ధనుంజయ్‌తో పాటు నామేవత్ ప్రవీణ్, రాపర్తి మహేష్‌లను పోలీసులు అరెస్టు చేశారు.వారి నుంచి 4 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1,500 నగదు, రక్తపు మరకలు ఉన్న బండరాయిని స్వాధీనం చేసుకున్నారు.కేసును వేగంగా ఛేదించి నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన ఆసిఫాబాద్ డీఎస్పీ బి.అశోక్, టౌన్ సీఐ బి.రవికుమార్, ఏఎస్ఐ భోజ గౌడ్, కానిస్టేబుళ్లు ప్రేమ్‌కుమార్, శేషారావు, సాగర్‌లను ఎస్పీ నితికా పంత్ అభినందించారు. అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలను గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

ఎస్టీయు వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి: 80 వసంతాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు, స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) సన్నద్ధమవుతోంది.ఇందులో భాగంగా గురువారం మహబూబాబాద్ లోని వీర భవన్ ఆవరణలో,80 వసంతాల ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.మహబూబాబాద్ జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు గన్నోజు ప్రసాద్,సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి సంయుక్తంగా ఈ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేట్ టీచర్స్ యూనియన్ 80 వసంతాల ఉత్సవాలు, ఈ నెల సెప్టెంబర్ 27,హైదరాబాద్ లోని నాగోల్ లోగల శుభం గార్డెన్స్ లో ఘనంగా జరగనున్నాయని తెలిపారు.ఉపాధ్యాయ హక్కుల కోసం,గత 80 ఏళ్లుగా ఎస్టీయూ తన వంతు పోరాటాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు.ఈ చారిత్రాత్మక వేడుకలను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని,జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నీలం వెంకటేశ్వర్లు, సంకపల్లి శ్రీనివాస్ రెడ్డి,గుర్రపు సత్యనారాయణ, శ్రీనివాస వర్మ, పాండురంగ చారి, కేదాస్ రమేష్,అజ్మీర వేణు,తండా సందీప్,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఏ ఐ కె ఎం ఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని

* తిప్పారెడ్డిగూడెంలో వినూత్న రీతిలో ప్రచారం



పాలేరు, ప్రజా స్ఫూర్తి: అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కె ఎమ్ ఎస్) జాతీయ 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ తిరుమలాయపాలెం మండలంలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా తిప్పారెడ్డిగూడెం గ్రామంలో ఎడ్ల కొడిర్లతో వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించి గ్రామ ప్రజలను మహాసభలకు తరలిరావాలని కోరారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న భూమి, గిట్టుబాటు ధర, సాగునీరు, ఎరువులు, ఉపాధి తదితర సమస్యలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో ఖమ్మం పట్టణంలో జరిగే ఏ ఐ కె ఎం ఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, సెప్టెంబర్ 28న జరిగే వేలాది మంది రైతు కూలీల మహాప్రదర్శన, బహిరంగ సభలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో రైతు కూలీ సంఘం మాజీ రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్రప్రసాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు గొర్రెపాటి వీరస్వామి,అచ్చ ఉప్పలయ్య,నాయకులు, పోలేపొంగు నాగయ్య, బ్రహ్మచారి, పట్టాభి,వీరన్న, ఎల్లయ్య, చిరంజీవి, నరసయ్య,బలయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తొర్ర సత్యం మరణం కార్మిక ఉద్యమానికి తీరని నష్టం

: సీహెచ్.రాజారెడ్డి



జనగామ, ప్రజాస్ఫూర్తి : సీపీఐ సత్యం గా పేరుగాంచిన కామ్రేడ్ తొర్ర సత్యం మరణం జిల్లాలోసీపీఐ పార్టీకి, కార్మిక ఉద్యమానికి తీరని నష్టమని సీపీఐ జి ల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్. రాజారెడ్డి అన్నారు. గురువారం జనగా మ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని తొర్ర సత్యం స్తూపం వద్ద ఐదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూ లమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ సీ పీఐ పార్టీ నిర్మాణంతో పాటు ఏఐటీ యూసీ హమాలీ కార్మిక సంఘం బలో పేతానికి సత్యం విశేష కృషి చేశారని తె లిపారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడి గా, వ్యవసాయ మార్కెట్ హమాలీ సం ఘం రాష్ట్ర అధ్యక్షుడిగా, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ కార్మి కులు, పేద ప్రజల కోసం పోరాడారని కొ నియాడారు. కార్యక్రమంలో సీ పీఐ నాయకులు ఆది సాయన్న,ఆకుల శ్రీనివాస్,చామకూర యాకూబ్,గుండెల్లి రాజు, భూమల ఐలయ్య,తిప్పరపోయి న సిద్దులు,యాదలక్ష్మి,సత్యం సతీమ ణి తొర్ర లలితతో పాటు పలువురు కా ర్మిక, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

బొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన సర్పంచ్ మౌనిక



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:మండలంలోని బొమ్మనపల్లి గ్రామ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక,డీసీసీ కార్యదర్శి వార్డు సభ్యులు బడుకోలు దేవేందర్ రెడ్డి,అందె సంపత్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు పాఠశాలలోని విద్యార్థుల బోధనా పద్ధతులను, వారికి అందుతున్న విద్యా ప్రమాణాలను పరిశీలించారు.అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను, రోజువారీ మెనూ అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక వసతులు, తాగునీరు,కల్పించిన సౌకర్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొంకట మౌనిక నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని స్పష్టం చేశారు.పాఠశాలలో ఉన్న వసతులపై,విద్యార్థుల ప్రగతిపై ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయ సిబ్బందికి పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల భవిష్యత్తుకు అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాచమల్ల కిషోర్,మీసేవ రమేష్, యాంసాని వీరేశం తదితరులు ఉన్నారు.

అనుమతులేని డీజే వాహన యజమానిపై కేసు నమోదు



ప్రజాస్ఫూర్తి ,జన్నారం :జన్నారం మం డ లం లోని ము రి మ డు గు గ్రామానికి చెందిన ములకల సంజీవ్ పై అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఒక కార్యక్రమంలో ఏపీ 01 డబ్ల్యూ 2860 అను నెంబర్ గల టాటా ఏస్ వాహనంలో డీజే పెట్టినందుకు గాను కేసు నమోదు చేసినట్లు జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ గురువారం రోజున నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీజే నిర్వహణ కోసం ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున డీజే నిర్వాహకుని పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా కూడా అనుమతి లేకుండా డీజే నిర్వహిస్తూ ప్రజలను ఇబ్బందికి గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి



భువనగిరి, ప్రజాస్ఫూర్తి :కరెంట్ కుట్రలను బయటపెట్టేందుకు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను మాజీ మంత్రివర్యులు,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో సందర్శించిన భువనగిరి మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ నాయకులు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో విద్యుత్ రంగంలో నెలకొన్న పరిస్థితులు థర్మల్ పవర్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గడానికి గల కారణాలను ప్రజల ముందుకు తీసుకురావడంలో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను భువనగిరి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి సందర్శించారు.

స్వర్ణ గిరిలో స్వామివారికి ఘనంగా అన్నకుటోత్సవం

భువనగిరి, ప్రజాస్ఫూర్తి: భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్వర్ణ గిరి లో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో ,సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామివారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ నిర్వహిస్తారు. అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని,లడ్డు,వడ,తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు.వేదమంత్రోచ్ఛారణలతో అర్పించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు.

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా నగదు పురస్కారం అందుకున్న కిస్టాపూర్ విద్యార్థినీ



ప్రజాస్ఫూర్తి, జన్నారం: గత విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సి ఫలితాలలో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కిస్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,రేండ్లగూడ గ్రామానికి చెందిన లసెట్టి శ్వేత 582 మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది . ప్రస్తుతము మహబూబ్ నగర్ లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (త్రిబుల్ ఐటీ) నందు మొదటి సంవత్సరము చదువుచున్నది. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ చేపట్టిన 2.20 కోట్ల తో చేపట్టిన "చదువుకో తెలంగాణ" కార్యక్రమం లో భాగంగా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా "చదువుకో తెలంగాణ" బహుమానం ఈనెల 24వ తేదీ గురువారం రోజున సెంచరీ కన్వెన్షన్ సెంటర్ ఈ.ఎస్.సి.ఐ క్యాంపస్ జయభేరి ఫైన్ నర్సింగ్ బౌల్ హైదరాబాద్ నందు విద్యార్థిని లసెట్టి శ్వేతకి రెండు లక్షల రూపాయల నగదు పురస్కారంతో పాటు సర్టిఫికెట్ అంద చేశారని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా రాజన్న, ఉపాధ్యాయులు దాముక కమలాకర్ తెలిపారు. విద్యార్థికి ఇంత గొప్ప మరియు అరుదైన అవకాశం రావడం పట్ల జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి పి చంద్రయ్య ఐఏఎస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా రాజన్న, మండల విద్యాధికారి, బి రాజేందర్, గ్రామ సర్పంచ్ వాసాల నరేష్, పాఠశాల ఏఏపిసి చైర్మన్ మంగ, పాఠశాల ఉపాధ్యాయులు జాడి మురళి,దామూక కమలాకర్, గోవర్ధన చారి, కొట్టే రాజన్న,బుచ్చిలింగయ్య, ప్రకాష్ బానవత్, నగేష్, మణెమ్మ,జ్యోతిశీల, అశోక్, నరహరిశర్మ,వాసు, కాంతయ్య, శ్రీనివాస్, రజితరాణి,సుస్మిత, అజీమ్,స్వప్న,కృష్ణమూర్తి, రాజిరెడ్డి రాజేశ్వర్, ఆర్ శ్రీనివాస్, అనురాధ మరియు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సుందరగిరి ఊర చెరువు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

*** ఉర చెరువు మత్తడి పొంగిపొర్లుతుండడంపై సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి హర్షం..**



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:మండలంలోని సుందరగిరి గ్రామంలోని ఊర చెరువు మత్తడి పడి,పొంగిపొర్లుతున్న సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురవడం వల్ల గ్రామంలో తాగునీటికి కానీ,సాగునీటికి కానీ ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయిందని హర్షం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో పంటలు బాగా పండి, రైతులందరూ సుఖసంతోషాలతో, ఆనందంతో వర్ధిల్లాలని కోరుకుంటూ తాము ఈ పూజా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, శ్రీమూర్తి శ్రీనివాస్, మంథని ప్రియాంక మహేందర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గందే సంతోష్ కుమార్,మాజీ దేవస్థానం చైర్మన్ గందే సంపత్ కుమార్, పెసరూ శ్రీనివాస్, మారుపాక రమేష్, సుంకరి శ్రీనివాస్, కక్కెర్ల వీరకుమార్, పాలకేంద్రం చైర్మన్ పిట్టల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌పీఓలతో వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీఓలు) వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై దృష్టి సారించి అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో ఏపిఇడిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎగుమతుల అవగాహన కార్యక్రమంలో ఆయన మా ట్లాడారు. జిల్లాలో ముఖ్యంగా చిట్టిము త్యాలు బియ్యం,ఎంటీయూ 1010 ర కాలకు విదేశీ మార్కెట్లో మంచి డిమాం డ్ ఉందన్నారు. జిల్లాలో సుమారు 44 వేల ఎకరాల్లో ఎంటీయూ 1010 సాగ వుతోందని, ఈ రకం బియ్యానికి విదేశీ మార్కెట్లో సుమారు రూ.3,600 వరకు ధర లభిస్తోందని తెలిపారు. భారత్ కృ షి నిర్యాత్ యోజనతో పాటు ఏపిఇడి ఏ అందించే సహాయాన్ని రైతులు, ఎఫ్ పీఓలు వినియోగించుకోవాలని సూచిం చారు. జిల్లాలోని 22 ఎఫ్‌పీఓలను ఎగు మతి మార్కెట్లతో అనుసంధానించేందు కు రాబోయే 30 రోజుల్లో కొనుగోలుదా రులు,రైతుల సమావేశాలు,ఎఫ్‌పీఓ మే ళాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. చిట్టిముత్యాలు సువాస న బియ్యాన్ని ఓడిఓపి లో ప్రత్యేక ఉత్ప త్తిగా అభివృద్ధి చేసి, నాణ్యత ప్రమాణా లు, ప్రత్యేక మిల్లింగ్, డిఎన్ఏ పరీక్షలు, ముందస్తు కొనుగోలు ఒప్పందాలతో ప్రీ మియం బ్రాండ్‌గా తీర్చిదిద్దాలని సూ చించారు.కార్యక్రమంలో అసిస్టెంట్ మే నేజర్ సుకేష్, జిల్లా వ్యవసాయ అధికా రి కె.అంబికా సోని, ఉద్యానవన శాఖ అధికారి నర్సయ్య, మత్స్యశాఖ అధికా రి రాణా ప్రతాప్, నాబార్డ్, డ్డమ్, ఏపిఇ డిఏ విజయ్, ఎల్.డి.ఎం ప్రతిభ, ఎఫ్‌పీ ఓలు, ఎఫ్‌పీసీల ప్రతినిధులు తదితరు లు పాల్గొన్నారు.

భువనగిరి లో ఘనంగా ఆయుర్వేద దినోత్సవం



భువనగిరి,ప్రజాస్ఫూర్తి:జిల్లా కేంద్రంలోని హోమియోపతి ఆసుపత్రిలో "ఆయుష్" ఆధ్వర్యంలో 11 వ ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణ్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యశాస్త్రం అతి పురాతనమైన చికిత్సా విధానమని ఆయన అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అల్లోపతీ, హోమియోపతి మరియు ఆయుర్వేద వైద్య విధానంలో రోగులను పరీక్షించి చికిత్స చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆహార నియమాలు పాటించి , నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోగలరని ఆయన అన్నారు. ఆయుష్ జిల్లా ఇంచార్జి డాక్టర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సదస్సు, వైద్య శిబిరంలో జిల్లా ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ చక్రధర్, జిల్లా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దుర్గా ప్రకాష్, సామాజిక కార్యకర్తలు మాటూరి బాలేశ్వర్, జంపాల అంజయ్య, హోమియోపతి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ భారతి, డాక్టర్ సంధ్య, డాక్టర్ అరుణ, ఫార్మాసిస్టు మంజుల, ఆసుపత్రి సిబ్బంది బాల లక్ష్మి, సంధ్యారాణి, అజీమ్, రమేష్, పలువురు రోగులు పాల్గొన్నారు

పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

*** జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: మినీ మీటింగ్ హాల్ లో గురువారం యాదాద్రి భువనగిరి జిల్లాలో పత్తి కొనుగోళ్లపై జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పత్తి సాగు, అంచనా దిగుబడి, మద్దతు ధర, కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం పత్తికి క్వింటాలుకు రూ.8,667 మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మద్దతు ధర సుమారు రూ.557 పెరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం సుమారు 1.12 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరిగిందని, సుమారు 6.75 లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. దీని ద్వారా సుమారు 35 వేల మంది పత్తి రైతులకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూ చిం చా రు. ఈ సమా వే శం లో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి, మార్కెటింగ్ అధికారి సారంగపాణి,సీసీఐ మహబూబ్‌నగర్ బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్, పత్తి జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ సభ్యులు, జిల్లా మార్కెటింగ్ అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గణనాథుల నిమజ్జనం



జనగామ, ప్రజాస్ఫూర్తి : వినాయక నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణనా థుల నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధల తో, విజయవంతంగా కొనసాగాయి. ఆ యా ప్రాంతాల నుంచి వినాయక విగ్రహా లను ఊరేగింపుగా నెల్లుట్ల చెరువు వద్దకు తీసుకువచ్చి భక్తులు నిమజ్జనం చే శారు.గణపతి బప్పా మోరియా నినా దాలతో పరిసర ప్రాంతాలు మార్మోగా యి. నెల్లుట్ల చెరువు వద్ద నిమజ్జనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బీజేపీ నాయకులు, గణప తి ఉత్సవ సమితి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రశాంత వాతావరణం లో నిమజ్జనాలు జరిగేలా సహకరించా రు. ఉత్సవాల్లో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి వీడ్కో లు పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దోజు జగదీశ్, దూసరి శివకృష్ణ, తుడుముల అనిల్, అశోక్, సంపత్ తదితరులు పా ల్గొన్నారు.పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గణనాథుల నిమ జ్జనాలతో నెల్లుట్ల చెరువు పరిసరాలు సందడిగా మారాయి.

గ్రామాల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు రూపొందించాలి

*** ఎమ్మెల్యే కూనంనేని**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : చుంచుపల్లి మండల పరిధిలోని ఎన్‌కే నగర్ కమ్మ సత్రంలో చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు మండలాల పంచాయతీ సర్పంచులు, సెక్రటరీలు, పంచాయతీ సిబ్బందికి 'వివిజి రామ్‌జి' పథకంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు మెరుగుపడే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కార్యాచరణ చేపట్టాలని,శ్రమతో కూడిన పనులు చేసే కుటుంబాలకు 125 రోజుల పనిదినాలు కల్పించేలా, 375 రకాల అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానంగా గ్రామాల్లో నీటి భద్రత, మౌలిక వసతులు, స్థిరమైన జీవనోపాధి కల్పన అనే మూడు అంశాలపై ప్రజల భాగస్వామ్యంతో ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అమలు చేసే ప్రతి కార్యక్రమం అర్హులకు చేరేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , డీఆర్‌డీవో విద్యాచందన, డిపిఓ అనూష, వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వరంగల్ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల ఆంగ్ల విభాగం హెడ్ గా జన్నారం వాసి



ప్రజాస్ఫూర్తి ,జన్నారం :ఉత్తర తెలంగాణలోని ఉన్నత చదువులకు నెలవై ఉండి, వరంగల్లు లో వెలసిన ప్రసిద్ధ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల ఆంగ్ల విభాగానికి హెడ్ గా జన్నారం మండలం అక్కపెల్లిగూడ వాసి, అసిస్టెంట్ ప్రొఫెసర్ అయినా జూల సత్యనారాయణ ను నియమిస్తూ, ప్రిన్సిపల్ జ్యోతి నుండి నియామక పత్రం అందుకున్నట్లు గురువారం రోజున జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం (100 ఏళ్ళ) శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా, పి వీ నరసింహ రావ్, ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతో మహోన్నత వ్యక్తులు చదువుకున్న ఈ చారిత్రక కళాశాలలోని ఆంగ్ల విభాగానికి తనను హెడ్ గా నియమించినందుకు ఎంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తనకు అవకాశం కల్పించిన వీసి , రిజిస్ట్రార్ మరియు ప్రిన్సిపాల్ కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.హెడ్ గా బాధ్యత లు స్వీకరించిన సత్యనారాయణ కు కళాశాలలోని పలువురు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.



మీ పిల్లల ఆరోగ్యం మీ చేతుల్లోనే

మీ పిల్లలు గంటల తరబడి టీవీ చూస్తున్నారా? స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్ స్క్రీన్లకు అతుక్కుపోయి ఎక్కువ సమయం గేమ్స్ ఆడుతున్నారా? తస్మాత్ జాగ్రత్త. ఏడాది పిల్లల నుంచి ఐదేళ్ల చిన్నారుల



విషయంలో నిర్లక్ష్యం పనికి రాదు. అన్నం తినకుండా మారం చేస్తున్నారని వారిని బుజ్జగించేందుకు టీవీ, స్మార్ట్ ఫోన స్క్రీన్లపై వీడియోలు చూపించడం కామన్ అయిపోయింది. ఇంట్లో పిల్లలకు.. ఫోన్ స్క్రీన్ ను చూపిస్తే తప్ప తినే పరిస్థితి లేదు. లేదంటే ఏడుస్తారని, తప్పని పరిస్థితుల్లో ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ఏదోలా బుజ్జగించేందుకు ఈ విధంగా చేస్తున్నారు.

అసలు సమస్య ఇక్కడే :

నిజానికి ఇలా చేస్తూ పోతే పిల్లల ఆరోగ్యానికి ఎంత ముప్పు వాటిల్లుతుందో తల్లిదండ్రులు గ్రహించలేక పోతున్నారు. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. టీవీ, మొబైల్, కంప్యూటర్ స్క్రీన్లను గంటల తరబడి చూస్తే.. అది పిల్లల ఆరోగ్యంపై ఎంతో ప్రభావం చూపిస్తుంది అనేదానిపై యూనైటెడ్ నేషన్స్ ఏజెన్సీ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. ఐదేళ్ల లోపు పిల్లలను రోజులో గంట కంటే ఎక్కువగా టీవీని చూడనియ్యొద్దు. వీడియోలు, కంప్యూటర్ గేమ్స్ కు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. ఏడాది కంటే తక్కువ వయస్సు శిశువులను ఎలక్ట్రానిక్ స్క్రీన్లను ఎట్టి పరిస్థితుల్లో దగ్గరగా ఉంచకూడదు. వీటి వల్ల రేడియేషన్ ప్రభావం శిశువులపై తీవ్రంగా ఉంటుందని హెచ్చరిస్తోంది. ఐదేళ్ల లోపు పిల్లలను ఫిజికల్ గా యాక్టివ్ గా ఉండేలా వారితో ఆటలు ఆడించాలి.

అధిక బరువుతో అనారోగ్యం :

పిల్లలకు ఎలక్ట్రానిక్ స్క్రీన్లకు అలవాటు చేస్తూ పోతే అతిగా బరువు పెరిగిపోవడం, స్థూలకాయత్వం వంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా స్థూలకాయంతో బాధపడే వారి సంఖ్య భారీగా పెరిగిపోయినట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. అధిక బరువు ఉన్నవారిలో ఎక్కువగా అకాల మరణాల నుంచి గుండెజబ్బులు, డయాబెటీస్, హైపర్ టెన్షన్, కొన్ని రకాల క్యాన్సర్లు పుట్టుకొచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. అకాల మరణాలను అడ్డుకోవాలంటే.. చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ముగ్గురిలో ఒకరు స్థూలకాయులే :

ఇప్పటి రోజుల్లో ముగ్గురిలో ఒకరు అధిక బరువు లేదా స్థూలకాయంతో బాధపడుతున్నారని, నలుగురిలో ఒకరు వ్యాయామం తగినంత చేయడం లేదని ఆమె చెప్పారు. ఐదేళ్ల లోపు వయస్సు ఉన్న చిన్నారుల్లో ప్రపంచవ్యాప్తంగా 4 కోట్ల మంది చిన్నారులు అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. వీరిలో 50 శాతం మంది చిన్నారులు ఆఫ్రికాకు చెందినవారు ఉండగా.. మిగతా వారంతా ఆగ్నేయ ఆసియా ప్రాంతలోవారే ఎక్కువగా ఉన్నట్టు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అధిక బరువు కలిగిన పిల్లలు 5.9 శాతంగా ఉన్నట్టు బుల్ వెల్లడించారు.

కనీసం 3 గంటలు వ్యాయామం :

పిల్లలకు సమయానికి కంటి నిండా నిద్రపోయేలా వాతావారణాన్ని కల్పించాలి. జీవితాంతం అదే అలవాట్లను అలవరుచుకునేలా చూడాలి. తద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే స్థూలకాయం, ఇతర వ్యాధుల నుంచి బయటపడవచ్చు. గంటల కొద్ది ఎలక్ట్రానిక్ డివైజ్ స్క్రీన్లను చూడటం వల్ల చిన్నారులపై ఎంత ప్రభావం చూపిస్తుందో నిపుణులు కొన్ని సూచనలు చేశారు. ఏడాది నుంచి నాలుగేళ్ల వయస్సు ఉన్న పిల్లలు రోజులో కనీసం మూడు గంటల పాటు వివిధ ఫిజికల్ యాక్టివిటీస్ చేయించాలని సూచించారు. ఏడాదిలోపు శిశువులతో నేలపై ఆడే ఆటలు ఆడించాలి.



ఈ జాగ్రత్తలు తప్పనిసరి :

- రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయించాలి
- తక్కువ దూరం ప్రయాణాలకు నడక ఉత్తమం
- సైక్లింగ్ అలవాటు చేయాలి
- టీవీ, కంప్యూటర్ గేమ్స్ కు తక్కువ టైం ఇవ్వాలి
- అవసరమైతే తప్ప మొబైల్ ఇవ్వకండి
- ఇంటి పనుల్లో భాగస్వామ్యం కల్పించాలి

ఇవి లివర్‌కు ఆల్కహాల్ కంటే డేంజర్!

మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం మనం ఎన్నో జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా మంచి ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం ఎంత ముఖ్యమో మన ఆరోగ్యానికి మంచిది కాని ఆహారాన్ని తినకుండా దూరం పెట్టడం కూడా అంతే ముఖ్యం. అంటే మన ఆహార అలవాట్లపైనే మన ఆరోగ్యం ఆధార పడి ఉంటుంది. మన ఆరోగ్యాన్ని పాడు చేసే అలవాట్లలో ఆల్కహాల్ తీసుకోవడం ఒకటి. అయితే మద్యం సేవించడం మాత్రమే కాదు అంతకంటే డేంజరస్ ఆహార అలవాట్లు కూడా ఉన్నాయి. మన ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఆహారాలను తీసుకుంటే మన లివర్ త్వరగా పాడైపోతుంది. ఇంతకీ ఆల్కహాల్ కన్నా ప్రమాదకరమైన ఆ ఆహారాలు ఏమిటి అనేది తెలుసుకుందాం.



తెలియకుండానే తినేస్తున్నాం..

ఆల్కహాల్ ఎక్కువగా తీసుకుంటే కాలేయం దెబ్బతింటుంది అనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసు. అయితే ఆల్కహాల్ తీసుకున్న దానికంటే కూడా కాలేయానికి చేటు చేసే ఆహారాలు చాలా ఉన్నాయి. మనకు తెలియకుండానే ఆ ఆహారాలను మనం తింటూ ఉంటాం. ఇక అటువంటి ఆహారాల్లో ఫ్రెంచ్ ఫ్రైస్ ఒకటి. బంగాళదుంపలను పొడవుగా కట్ చేసి వాటిని మరిగించిన నూనెలో ఫ్రై చేసే ఫ్రెంచ్ ఫ్రైస్ తో ఆరోగ్యానికి చాలా అనర్థం జరుగుతుంది.

ఎలా పడితే అలా వద్దు..

మనలో చాలా మంది మాంసాన్ని తింటారు. కానీ దాన్ని మామూలు కూరలో పండుకుంటే పర్వాలేదు. కానీ ఫ్రైడ్ చికెన్ లాంటి ప్రయోగాలు చేసి తింటే మన ఆరోగ్యం పాడైపోతుంది. ముఖ్యంగా దీని ప్రభావం లివర్ పైనే పడుతుంది. ఫ్రైడ్ చికెన్ కూడా విపరీతమైన నూనెలోనే వేయిస్తారు. అతిగా నూనెలో ఫ్రై చేయడం వల్ల ఇది కాలేయం పైన తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. ఇక మన ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేవాటిలో రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన మాంసం కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయి.

అధిక కొవ్వుతో ఎఫెక్ట్...

రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన మాంసాన్ని ఎక్కువగా తినడం వల్ల కూడా అందులో అధిక మొత్తంలో ఉండే కొవ్వు కాలేయాన్ని దెబ్బతీస్తుంది. ఇది మాత్రమే కాదు ఫాస్ట్ ఫుడ్ లోను, నిల్వ చేసిన సూప్ లు, ప్రాసెస్ చేసిన మాంసం వంటి వాటిలోనూ సోడియం ఎక్కువగా ఉంటుంది. వీటి వల్ల కాలేయానికి ముప్పు వాటిల్లుతుంది.

మితంగా తీసుకోవడమే ఉత్తమం...

మనలో చాలా మంది స్వీట్లు ఎడాపెడా తినేస్తుంటారు. ఇక కూల్ డ్రింక్స్ అంటే అందరికీ ఇష్టమే. వీటి వల్ల ఫ్యాటీ లివర్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ప్యాక్ చేసిన స్నాక్స్, ప్రాసెస్ చేసిన ఆహారం ఏదైనా సరే కాలేయానికి హాని చేస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. వాటిని తినకుండా ఉండడానికే చూడాలి. ఒక వేళ తిన్నా ఎంత మితంగా తీసుకుంటే అంత మంచిది. ఈ ఆహారాలన్నీ మన లివర్ కు ఆల్కహాల్ కంటే డేంజర్.. వీటిని ఎక్కువగా తిని అనవసరమైన అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు.

ఇలా చేసి ఒత్తిడికి చెక్ పెట్టేయండి

ఈ కాలంలో స్కూల్ పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు ప్రతి ఒక్కరికి ఒత్తిడి కామన్ అయిపోయింది. చదువులు, ఉద్యోగాలు, కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ఇలా పలు కారణాలతో తమలో తామే కుమిలిపోతున్నారు. కొంత మంది ఇంటి బడ్జెట్, పనులు, పిల్లలు, బంధువుల కారణంగానూ తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారు. సామాన్యుల దగ్గరి నుంచి విద్యార్థులు, మేధావులు, అధికారులు, కార్పొరేట్ దిగ్గజాల వరకూ అంతా మానసిక ఒత్తిడితో బాధపడుతున్నారు. దీంతో ఆందోళన, కుంగుబాటు, గుండెజబ్బులు, స్ట్రోక్ వంటి మానసిక, శారీరక సమస్యలెన్నో చుట్టుముడుతున్నాయి. మనిషిని మానసికంగా కృంగదీసే ఈ ఒత్తిడిని తగ్గించుకొని, సంతోషంగా ఎలా ఉండాలో ప్రతి ఒక్కరూ తెలుసుకోండి.

తరచూ వ్యాయామం..

ఒత్తిడి స్థాయిలను తగ్గించే ఉత్తమ మార్గాల్లో వ్యాయామం ఒకటని నిపుణులు చెబుతున్నారు. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది, ఈ హార్మోన్ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. వ్యాయామం ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. రోజూ వ్యాయామం చేస్తే.. శరీరం, మనస్సు విశ్రాంతి స్థితికి వెళ్తాయి.

ప్రశాంతమైన నిద్ర..

ఒత్తిడిని కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. నిద్ర సరిగ్గా లేకపోతే.. మనకు చిరాకు, అలసట, ఆందోళనగా అనిపిస్తుంది. నిద్ర లేకపోవడం వల్ల కార్టిసాల్ స్థాయిలు కూడా పెరుగుతాయి. ఇది ఒత్తిడిని పెంచుతుంది. నిద్ర లేమికి దారి తీస్తుంది. నిద్ర చాలా ముఖ్యం, అందులోనూ రాత్రి నిద్ర మరింత ముఖ్యం. ప్రతి రోజు తప్పకుండా రాత్రి పూట కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

శ్వాస వ్యాయామాలతో మేలు..

ఒత్తిడిగా ఫీల్ అయినప్పుడు శ్వాస వ్యాయామాలు ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. డైలీ శ్వాస వ్యాయామాలు ప్రాక్టీస్ చేస్తే ప్రశాంతంగా ఉండవచ్చట. మీ శ్వాసపై దృష్టి పెడుతూ.. డీప్ బ్రీత్ ఎక్సర్‌సైజ్‌లు ప్రాక్టీస్ చేస్తే.. మీ మనస్సుకు విశ్రాంతి లభిస్తుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. రోజుకు కనీసం పది నిమిషాలు డీప్ బ్రీత్ ఎక్సర్‌సైజ్‌లు ప్రాక్టీస్ చేస్తే.. ఒత్తిడి తగ్గుతుంది.


పోషకాహారమూ ముఖ్యమే...

మన శరీరం సక్రమంగా పని చేయడానికి సమతుల్య, పోషకాహారం చాలా ముఖ్యం. ఒత్తిడిని కంట్రోల్‌లో ఉంచడానికి.. పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్ వంటి వివిధ రకాల సంపూర్ణ ఆహారాలను తీసుకుంటే మంచిది. ప్రాసెస్ చేసిన ఫుడ్స్, చక్కెర, కూల్ డ్రింక్స్ వంటి ఆహారాలకు దూరంగా ఉండాలి.

ఇష్టమైనవారితో మాట్లాడండి..

ఒత్తిడిని తగ్గించడానికి.. పక్క వాళ్ల సహకారం కూడా ఎంతో బాగా పని చేస్తుంది. భావోద్వేగ మద్దతును అందించడానికి, ఒంటరితనం దూరం చేయడానికి.. స్నేహితులు, ఇష్టమైన వారితో ఎక్కువ సమయం గడపండి. మన మనసులో ఉన్న ప్రతి విషయం ఇష్టమైన వారితో చెప్పుకుంటే కాస్త భారం దిగిపోతుంది. అంతే కాకుండా అవతల వ్యక్తి మాటలు మనకు ఒత్తిడిని తగ్గిస్తాయి.





తొలిసారి డ్యూయల్ రోల్‌లో
శర్వానంద్

కెరీర్‌లో ఫస్ట్ టైమ్ టాలీవుడ్ హీరో శర్వానంద్ డ్యూయల్ రోల్‌లో కనిపించబోతున్నాడు. అతడు హీరోగా సీనియర్ డైరెక్టర్ శ్రీనువైట్ల డైరెక్షన్‌లో జార్జ్ క్రిష్ ఫేరుతో ఫన్ లవ్ స్టోరీ తెరకెక్కుతోంది. ఈ సినిమాలో శర్వానంద్ సరసన మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. డైరెక్టర్ శ్రీనువైట్ల బర్త్‌డే సందర్భంగా జార్జ్ క్రిష్ ఫస్ట్ లుక్ వీడియోను మేకర్స్ గురువారం రిలీజ్ చేశారు. ఫస్ట్ బూస్టర్ పేరుతో రిలీజ్ చేసిన ఈ వీడియోలో క్రిస్టియన్ యువకుడు జార్జ్‌గా, హిందూ అబ్బాయి క్రిష్‌గా రెండు డిఫరెంట్ లుక్‌లలో శర్వానంద్ కనిపించాడు. ఈ పాత్రల మధ్య శర్వానంద్ చూపించిన వేరియేషన్స్, అతడి ఎక్స్‌ప్రెషన్స్ నవ్వి స్తున్నాయి. ఇవి రెండు మాత్రమే కాకుండా మరో క్లాస్ లుక్‌లో కనిపించి సర్‌ప్రైజ్ చేశాడు. శ్రీనువైట్ల మార్కు కామెడీతో ఔట్ అండ్ ఔట్ ఎంటర్‌టైనర్‌గా ఈ మూవీ తెరకెక్కుతోంది. ప్రస్తుతం జార్జ్ క్రిష్ షూటింగ్ శరవే గంగా సాగుతోంది. సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 14న ఈ మూవీని థియేటర్లలోకి తీసుకురా బోతున్నట్లు వెల్లడించారు.

విలన్‌గా రష్మిక ?

హీరోయిన్లు అంటే పాటలు, గ్లామర్ కోసమే పరిమితం అనే ట్రెండ్‌ను తిరగరాస్తోంది నేషనల్ క్రష్ రష్మిక మందన్న. తాజాగా కెరీర్‌లో ఫస్ట్ టైమ్ నేషనల్ క్రష్ విలన్‌గా కనిపించబోతుంది. అల్లు అర్జున్ హీరోగా సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ కథతో రాకా మూవీ తెరకెక్కుతోంది. ఈ పాన్ ఇండియన్ మూవీలో దీపికా పదుకోణ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమెతో పాటు రష్మిక మందన్న, జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్ కథా నాయికలుగా కనిపించబోతున్నట్లు చాలా వార్తలొస్తున్నాయి. తాజాగా ఈ రూమ ర్లను నిజం చేస్తూ రష్మిక ఇటీవలే రాకా షూటింగ్‌లో జాయిన్ అయ్యింది. ప్రస్తుతం ముంబైలో జరుగుతోన్న షెడ్యూల్‌లో అల్లు అర్జున్, రష్మిక మందన్నలపై డైరెక్టర్ అట్లీ కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సైన్స్ ఫిక్షన్ సినిమాలో రష్మిక మందన్న నెగెటివ్ షేడ్స్‌తో కూడిన పాత్రలో కనిపించబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్‌కు ధీటుగా ఆమె విలనిజం ఉంటుందని అంటున్నారు.





స్పెషల్ సాంగ్‌లో కేథరిన్

కేథరిన్ సిగ్మా మూవీలో స్పెషల్ సాంగ్ చేసింది. దళపతి విజయ్ తనయుడు జాసన్ సంజయ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సందీప్ కిషన్ హీరోగా నటించాడు. ఫరియా అబ్దుల్లా కథానాయికగా కనిపిస్తోంది. ఈ సినిమాలో సులోచన అంటూ సాగే ఓ పాటలో సందీప్‌కిషన్‌తో కలిసి కేథరిన్ స్టెప్పులు వేసింది. ఈ మాస్ సాంగ్‌కు కేథరిన్ గ్లామర్ హైలైట్‌గా నిలవబోతున్నట్లు మేకర్స్ చెబుతోన్నారు. ఈ ప్రత్యేక గీతం కోసం కేథరిన్ కోటిన్నర రెమ్యూనరేషన్ డిమాండ్ చేసినట్లు సమాచారం. హీరోయిన్ ఫరియా అబ్దుల్లా కంటే కేథరిన్ ఎక్కువ రెమ్యూనరేషన్ దక్కించుకున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

రెట్రో లుక్‌లో రణ్‌భీర్‌కపూర్



బాలీవుడ్‌లో సక్సెస్‌ఫుల్ జోడీగా పేరుతెచ్చుకు-న్నారు రణ్ భీర్‌కపూర్, అలియా భట్. ఈ జోడీ తాజాగా మరో చిత్రంలో నటిస్తోంది. లవ్ అండ్ వార్ అనే టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు సంజయ్‌లీలా భన్సాలీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ వచ్చే ఏడాది జనవరి 21న థియేట ర్లలోకి రాబోతుంది. రణ్ భీర్‌కపూర్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ గురువారం రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో చాలా వయలెంట్‌గా ఈ బాలీవుడ్ హీరో కనిపి స్తున్నారు. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



అమెజాన్ ప్రైమ్‌లో రంభ ఊర్వశి మేనక

యాంకర్ విష్ణుప్రియ ప్రధాన పాత్రలో నటించిన తెలుగు రొమాంటిక్ ఫాంటసీ కామెడీ మూవీ రంభ ఊర్వశి మేనక థియేటర్లలో డిజాస్టర్‌గా నిలిచింది. అల్లరి నరేష్ హీరోగా, సురభి హీ రోయిన్‌గా నటించిన ఈ సినిమాలో విష్ణుప్రి యతో పాటు రాశీసింగ్, ప్రిషా సింగ్, సీనియర్ నరేష్, వెన్నెలకిషోర్ కీలక పాత్రల్లో కనిపించా రు. సెప్టెంబర్ 25 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ మూవీ స్ట్రీమింగ్ కాబోతుంది. గురువారం రిలీజ్ డేట్‌ను ఓటీటీ ప్లాట్‌ఫామ్ అఫీషియల్‌గా ప్రక టించింది. హాస్య మూవీస్‌తో కలిసి అన్నపూర్ణ స్టూడియోస్ ఈ సినిమాను నిర్మించింది. చైతన్ భరద్వాజ్ సంగీతం అందించారు.



చంపుతామంటున్నారు..

టాలీవుడ్ కొరియోగ్రాఫర్స్ శేఖర్, రఘు మాస్టర్‌లపై జానీ మాస్టర్ భార్య సుమలత దేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంపుతానంటూ కొందరు బెదిరింపులకు పాల్పడు తున్నారని, తనతో పాటు తన కుటుంబసభ్యులకు రక్షణ కల్పించాలని ఈ ఫిర్యాదు లో పేర్కొన్నది. తాను అధ్యక్ష పదవికి రాజీనామా చేయకపోతే చంపేస్తామని కొందరు తీవ్రంగా బెదిరించినట్లు పేర్కొన్నారు. తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్స్ అండ్ డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ లో గత కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.